



మనం మన కోసం చేసేది మనతోనే అంతరించిపోతుంది. ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలిచి ఉంటుంది.

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 36 | ఆదివారం 29 జూన్ 2025 | పేజీలు : 10 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## ఆగస్టు 15 నుండి
# ఉచిత బస్సు పథకం

- ఆర్‌టిసి బస్సులు, సర్వీసు స్టేషన్ల నిర్వహణ ప్రైవేటుకు...
- ఆర్థిక ఇబ్బందులున్నా ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు
- సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 28:**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 'సూపర్ సిక్స్' లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు. పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ విద్యుత్ ఆధారిత ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే, ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

**ఆర్థిక కష్టాలున్నా హామీలు నిలబెట్టుకోవాలి**

రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు. ఖర్చు ఎలా తగ్గించుకోవాలి... ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా సమర్థత పెంచుకోవాలని చెప్పారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా

- మిగతా 2లో..



## పూరీ జగన్నాథ రథయాత్రలో
# తొక్కిసలాట

### - 600 మందికి పైగా గాయాలు

**భువనేశ్వర్- సూర్య వాస్తవం, జూన్ 28:**

ఒడిశాలోని పూరి జగన్నాథ ఆలయంలో రథయాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 625 మంది గాయపడ్డారు. స్థానిక మీడియా కథనం ప్రకారం చాలా మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిలో మహిళలు, పిల్లలుఎక్కువ మంది ఉన్నారు. వీరంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో జర్నలిస్టులు కూడా ఉన్నారని

- మిగతా 2లో..



## 'రా' చీఫ్‌గా
# పరాగ్ జైన్ నియామకం

- ప్రస్తుత చీఫ్ రవి సిన్హా స్థానంలో బాధ్యతలు
- రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్న జైన్
- ఇంటెలిజెన్స్ వర్గాల్లో 'సూపర్ స్లూత్'గా గుర్తింపు
- ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన వైనం
- జైన్ 1989 పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూన్ 28:**

భారత గూఢచార సంస్థ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) నూతన అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి పరాగ్ జైన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత చీఫ్ రవి సిన్హా పదవీకాలం జూన్ 30తో ముగియనున్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. జూలై 1 నుంచి పరాగ్ జైన్ రెండేళ్ల పాటు ఈ కీలక బాధ్యతలను నిర్వర్తిస్తారు. 1989 బ్యాచ్‌కు చెందిన పంజాబ్ కేడర్ ఐపీఎస్ అధికారి అయిన పరాగ్ జైన్, గతంలో పంజాబ్ డీజీపీగా కూడా సేవలు అందించారు. 2021 జనవరి 1న ఆయన డీజీపీ హోదా పొందారు. ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ జూన్ 2న ఆమోదముద్ర వేసింది. గూఢచార వర్గాల్లో పరాగ్ జైన్‌కు 'సూపర్ స్లూత్' అనే పేరుంది.

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


# నిఘా నీడలో సురక్ష @ 360

- టెక్నాలజీతోనే నేరాలకు అడ్డుకట్ట
- ఆన్ లైన్ మోసాలు పెరిగాయి... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: హోంమంత్రి అనిత
- విజయవాడలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత
- ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



**విజయవాడ - సూర్య వాస్తవం, జూన్ 28:**

"గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండండి. క్షణికావేశంలో వాటిని క్లిక్ చేస్తే మీ కష్టార్జితం మొత్తం సైబర్ నేరగాళ్ల పాలవుతుంది" అంటూ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలను తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని, సాంకేతికతను మంచి కోసం ఎంతగా వాడుతున్నామో, చెడుకు కూడా అంతేస్థాయిలో వినియోగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**టెక్నాలజీతోనే నేరాలకు అడ్డుకట్ట**

సైబర్ నేరాలతో పాటు, భౌతిక నేరాలను కూడా సాంకేతిక పరిజ్ఞానంతోనే అరికట్టగలమని మంత్రి అనిత స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతి వీధి, ప్రతి గ్రామాన్ని సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావడమే మా లక్ష్యం. టెక్నాలజీ వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుండటం అభినందనీయం" అని ఆమె అన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి ఏర్పాటుతో రాష్ట్రవ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

**ప్రార్థనా మందిరాలకు 'సురక్షా' కవచం**

ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని ఆలయాలు, చర్చిలు, మసీదుల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన 28 'సురక్షా డివైస్ కిట్ల'ను

- మిగతా 2లో..



## మహా న్యూస్ ఛానల్‌పై
# దాడి గర్హనీయం

- హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- మీడియాపై దాడులు చేయడం సరికాదని హితవు
- వార్తలపై అభ్యంతరాలకు దాడులు పరిష్కారం కాదన్న పవన్
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి

2లో

# ప్రతి ఇంటికీ తాగునీటి పైపులైను

- ఎఐఐబి ద్వారా రూ.5350 కోట్లతో టెండర్లు
- ఔట్ సోర్సింగ్ సమ్మెపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చిస్తాం
- మంత్రి నారాయణ



**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 28:**

రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలో వందశాతం రక్షిత తాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. శనివారం సాయంత్రం ఉండవల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో పట్టణాభివృద్ధిశాఖపై సిఎం సమీక్ష నిర్వహించారు. అనంతరం వివరాలను మంత్రి నారాయణ అక్కడే మీడియాకు వెల్లడించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, రోడ్లు, పార్కులను కోరుకుంటున్నారని తెలిపారు. గతంలో అభివృద్ధి పనుల కోసం ఎఐఐబి నుండి రూ.5800 కోట్లు తీసుకొచ్చామని తెలిపారు. కేంద్రం నుండి రూ.3000 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడంతో నిధులు మధ్యలోనే నిలిచిపోయాయని పేర్కొన్నారు. అన్నిటినీ పరిష్కరించుకుంటూ వస్తున్నామని వివరించారు. ఇప్పటికే అమృత్ స్కీమ్ నిధులకు గ్రీన్ సిగల్ వచ్చిందని, టెండర్లు పిలిచామని వివరించారు. ఈ పనులు పూర్తయితే 85 శాతం ఇళ్లకు నేరుగా తాగునీరు అందుతుందని వివరించారు. అయితే బోర్ల నుండి వచ్చే నీరు కాకుండా నదులు, కాలువల ద్వారా నీటిని ఇళ్లకు సరఫరా చేస్తామని తెలిపారు. ఎఐఐబి నుండి వచ్చే రూ.5350 కోట్లతో మిగిలిన డ్రింకింగ్‌వాటర్ పనులు పూర్తి చేస్తామని వివరించారు. 2029 నాటికి రాష్ట్రంలో మురుగునీటిని శుద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో ఎస్‌టిపిలు నిర్మిస్తామని అన్నారు. ప్రతి రోజూ రాష్ట్రంలో 8000 టన్నుల ఘన వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని, వీటి నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గతంలో పది వేస్ట్‌టు ఎనర్జీ ప్లాంట్లు నిర్మిస్తే వాటిల్లో ప్రస్తుతం రెండే నడుస్తున్నాయని అన్నారు. కడప, కర్నూలు, విజయవాడ, తిరుపతిలో

- మిగతా 2లో..



## బిజెపికి తొత్తులుగా
# పాలక, ప్రతిపక్ష పార్టీలు

- కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల
- పోలవరం ఎత్తు తగ్గించడంపై ఏపీ ఎంపీలు మౌనంగా ఉన్నారని విమర్శ
- ఎంపీల్లో ప్రశ్నించే ఒక్క మగాడూ లేరంటూ ఘాటు వ్యాఖ్యలు
- రాహుల్ ప్రధాని అయితేనే విభజన హామీలు నెరవేరుతాయని స్పష్టీకరణ

2లో

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



## పూరీ జగన్నాథ రథయాత్రలో
# తొక్కిసలాట

(మొదటిపేజీ తరువాయి)

వార్తలొస్తున్నాయి. రథయాత్రను లాగుతున్న తాళ్లను పట్టుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం వల్ల తొక్కిసలాట జరిగి ఒకరిపై ఒకరు పడిపోయారని మీడియా పేర్కొంది. క్షతగాత్రులలో దాదాపు 70 మంది పూరి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారిలో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. మిగిలిన వారు స్థానిక ఆసుప్రతుల్లో చికిత్స తీసుకుంటున్నారు. బాలగండి ప్రాంతానికి సమీపంలో జరిగిన రథయాత్రలో అనేక మంది గాయపడ్డారని వర్గాలు తెలిపాయి. కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ స్పందించారు. గాయపడిన వారికి చికిత్స అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## 'రా' చీఫ్‌గా
# పరాగ్ జైన్ నియామకం

(మొదటిపేజీ తరువాయి)

మానవ మేధస్సు (హ్యూమింట్), సాంకేతిక మేధస్సును (టెక్ఇంట్) సమర్థవంతంగా మిళితం చేసి క్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతం చేయడంలో ఆయన దిట్ట అని అధికారులు చెబుతుంటారు. ఈ నైపుణ్యమే అత్యున్నత స్థాయి ఆపరేషన్లకు కీలకంగా నిలుస్తుందని వారు వివరిస్తున్నారు.

ఇటీవల పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో పరాగ్ జైన్ కీలక పాత్ర పోషించారు. ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై కచ్చితమైన దాడులు చేసేందుకు ఆయన బృందం అందించిన ఇంటెలిజెన్స్ సమాచారం భారత బలగాలకు ఎంతగానో ఉపయోగపడింది. వీటితో పాటు, జమ్మూ కాశ్మీర్‌లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం కూడా పరాగ్ జైన్‌ను ఈ పదవికి ఎంపిక చేయడంలో దోహదపడింది. గతంలో ఆయన కెనడా, శ్రీలంక వంటి దేశాల్లోనూ భారత ప్రతినిధిగా దౌత్యపరమైన సేవలు అందించారు.

# నిఘా నీడలో సురక్ష
## @ 360

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి పంపిణీ చేశారు. ఈ పరికరాల ద్వారా ప్రార్థనా మందిరాల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, "ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజం సాధ్యం. 'సురక్షా 360' కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి, ప్రతి పౌరుడికి భద్రతాభావం కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ తాగునీటి పైపులైను

(మొదటిపేజీ తరువాయి)

ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలుస్తామని, ఈ ప్లాంట్లన్నీ అందుబాటులోకి వస్తే 7500 టన్నుల చెత్త ప్రతిరోజూ విద్యుత్‌గా మారుతుందని అన్నారు. మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణ కోసం కాంపాక్టర్లు, స్వీపింగ్ మెషిన్ల కోసం రూ.225 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. 2014-19లో 5 లక్షల టిడ్కో ఇళ్ల పనులు ప్రారంభించగా గత ప్రభుత్వం 2.60 లక్షలకు తగ్గించిందని వివరించారు. త్వరలోనే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తామని అన్నారు. మున్సిపాలిటీల్లో ఇంజనీరింగ్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మెపై మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## మహా న్యూస్ ఛానల్‌పై
# దాడి గర్హనీయం

- హైదరాబాద్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- మీడియాపై దాడులు చేయడం సరికాదని హితవు
- వార్తలపై అభ్యంతరాలకు దాడులు పరిష్కారం కాదన్న పవన్
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి

**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 28:**

హైదరాబాద్‌లో మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత గర్హనీయమైన చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మీడియా సంస్థలు ప్రసారం చేసే వార్తలు లేదా కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని తెలియజేయడానికి నిర్దిష్టమైన, ప్రజాస్వామ్యబద్ధమైన పద్ధతులు ఉంటాయని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆ మార్గాలను అనుసరించకుండా, నేరుగా కార్యాలయాలపై దాడులకు దిగడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని తెలిపారు. మహా న్యూస్ ఛానెల్‌పై జరిగిన ఈ దాడిని ప్రజాస్వామ్యాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మీడియా గొంతును నొక్కే ఇలాంటి ప్రయత్నాలను సహించరాదని పేర్కొన్నారు. ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. దాడికి బాధ్యులైన వారిని గుర్తించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పవన్ కల్యాణ్ సూచించారు.

## ఆగస్టు 15 నుండి
# ఉచిత బస్సు పథకం

(మొదటిపేజీ తరువాయి)

ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**వివిధ మోడళ్ల పరిశీలనకు సీఎం ఆదేశం**

"బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్ని పరిశీలించాలి. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్... ఇలా ఏ బస్సు కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించండి. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం... ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించండి. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి.... ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయండి. పూర్తి స్థాయిలో కసరత్తు జరగాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**అదనంగా 2,536 బస్సులు అవసరం**

కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు లెక్కలు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. అలాగే బస్ స్టేషన్లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్ల నిర్వహణ, బస్సుల సమాచార బోర్డులు, ఇతర సౌకర్యాలను మెరుగుపరచాల్సి ఉందని సీఎంకు అధికారులు వివరించారు.

**ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణిస్తారని అంచనా**

రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారు. వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉంది. అయితే ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఇది 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి మహిళ సగటున వారానికి ఒకసారి అయినా ప్రయాణిస్తుంటారని తెలిపారు. అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉంది. పథకం అమలు తర్వాత ఈ సంఖ్య 13.39 కోట్లకు పెరగొచ్చు. మొత్తమ్మీద ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుంది.

**అన్ని రాష్ట్రాలకన్నా ఉత్తమంగా రాష్ట్రంలో అమలు**

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. అయితే ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా... ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**57 శాతం పల్లె వెలుగు, సిటీ బస్సు సర్వీసులే**

మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయి. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి.

అలాగే ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు మరో 17 శాతం ఉన్నాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోంది.

## బీజేపీకి తొత్తులుగా
# పాలక, ప్రతిపక్ష పార్టీలు

- కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల
- పోలవరం ఎత్తు తగ్గించడంపై ఏపీ ఎంపీలు మౌనంగా ఉన్నారని విమర్శ
- ఎంపీల్లో ప్రశ్నించే ఒక్క మగాడూ లేరంటూ ఘాటు వ్యాఖ్యలు
- రాహుల్ ప్రధాని అయితేనే విభజన హామీలు నెరవేరుతాయని స్పష్టీకరణ

**కాకినాడ - సూర్య వాస్తవం, జూన్ 28:**

దేశంలో ప్రజలు సుభిక్షంగా, సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ పాలన చాలా అవసరమని రాష్ట్రంలో అధికార కూటమిలోని పార్టీలైన టీడీపీ, జనసేనతో పాటు ప్రతిపక్ష వైసీపీ కూడా రాష్ట్రానికి విభజన హామీలను అమలు చేయకుండా అన్యాయం చేసిన బీజేపీకి తొత్తులుగానే వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో పార్టీ బలోపేతంపై సమావేశాన్ని నిర్వహించారు.

మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం తాను రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నానని అందులో భాగంగా కాకినాడకు వచ్చానన్నారు. నాడు చంద్రబాబు, నేడు కూటమి ద్వారా బీజేపీకి పూర్తి మద్దతు ఇచ్చి రాష్ట్రానికి రావాల్సిన అన్ని హామీలను గాలికి వదిలేసారన్నారు. అలాగే అంతకుముందు జగన్ మెడలు వంచి ప్రత్యేక హెూదా తెస్తానని చెప్పి స్వార్థం కోసం బీజేపీకి తొత్తుగా వ్యవహరించి రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. దివంగత సీఎం వైఎస్ ఏనాడు బీజేపీకి అనువుగా వ్యవహరించలేదని జగన్ అలా వ్యవహరించి వైయస్ పరువు తీసారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 11 ఏళ్లుగా హెూదా ఇచ్చినట్టుగా, హామీలు అమలు చేసిననట్లుగా, పోలవరం ప్రాజెక్టు నిర్మించినట్లుగా, అమరావతి పూర్తి చేసినట్లుగా బాబు, పవన్ ఊహించుకుంటున్నారేమోనని ఎద్దేవా అన్నారు.

రాజధానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇస్తున్నారని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేయనని ఇంతవరకు ప్రధాని మోడీ చెప్పలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోతున్నారని రాష్ట్రంలో తల్లికి వందనం సంబంధించి 87 లక్షల మంది అర్హులు ఉంటే 60 లక్షల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, మహిళా శక్తి పేరుతో 18వేలు ఇచ్చే పథకం కూడా ఇంకా ప్రారంభించలేదన్నారు. ఉచిత బస్సు హామీకి తక్కువ బడ్జెట్ అవుతుందని అయినా దాన్ని అమలు చేయలేదని ఈ పథకం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో చాలా బాగా అమలవుతుందని షర్మిల చెప్పారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు కడితేనే అది పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని నిపుణులు చెబుతున్నా కేంద్ర మాత్రం 41 మీటర్లు కడితేనే నిధులు ఇస్తామని చెప్పిన అంశాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో ఏ ఒక్క ఎంపీ కూడా మాట్లాడకపోవడం గమనార్హమన్నారు. గడిచిన ఐదేళ్లలో జగన్ విద్యుత్ చార్జీల భారం ప్రజలపై 32 వేల కోట్లు వేస్తే గడిచిన ఒక ఏడాదిలో కూటమి ప్రభుత్వం 17వేల కోట్ల రూపాయల భారాలను మోపిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ఇంతటి అన్యాయం చేస్తున్న పాలక కూటమి పార్టీలు, ప్రతిపక్ష వైసీపీ ఇంకా వారికి విధానాలకు మద్దతిచ్చి తొత్తులుగా వ్యవహరించడం తగదని షర్మిల ధ్వజమెత్తారు. అనంతరం కార్యక్రమంలో కార్యకర్తల సమస్యలు వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి ఎంఎం పల్లంరాజు, జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందం, నాయకులు కామన ప్రభాకర్ రావు, చెక్క నూకరాజు, నీరుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దీపావళికి టిడ్కో ఇళ్ళు
## - మంత్రి నారాయణ

**ఒంగోలు - సూర్య వాస్తవం, జూన్ 28:** రాష్ట్రంలోని టిడ్కో ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు అందిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. ఒంగోలులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. టిడ్కో ఇళ్లను 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు కేటగిరీలుగా చేపట్టినట్లు తెలిపారు. వీటిలో 365, 430 చదరపు అడుగుల ఇళ్లను ముందుగా పూర్తిచేసి దీపావళి నాటికి లబ్ధిదారులకు అందిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఇల్లు ఇవ్వకపోగా లబ్ధిదారుల పేరుతో బ్యాంకు రుణం తీసుకుందని, ఈ రుణం రీపేమెంట్ కాకపోవడంతో బ్యాంకు ఖాతాలు ఎన్‌పి అయ్యాయన్నారు. ఈ విషయాన్ని బ్యాంకర్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు బ్యాంకర్లకు రూ.140 కోట్లను చెల్లించామన్నారు. తద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు వచ్చినట్లు మంత్రి తెలిపారు. నాలుగేళ్లలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కొళాయి ద్వారా రక్షిత మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. బోర్లు నుండి కాకుండా నదుల వంటి ఉపరితల నీటి వనరుల నుంచి సరఫరా చేస్తామన్నారు.

# 'బొత్స' ఉత్తరాంధ్ర ద్రోహి
## - టీడీపీ నేత కళా వెంకట్రావు



**అమరావతి - సూర్య వాస్తవం, జూన్ 28:** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర ద్రోహి అని ఎమ్మెల్యే కళా వెంకట్రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పేరుకే ఉత్తరాంధ్ర నాయకుడు అని, వైసిపి పాలనలో ఒక్క పరిశ్రమనూ ఈ ప్రాంత జిల్లాలకు తీసుకొచ్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో టిసిఎస్, కాగ్నిజాంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రకు తీసుకొచ్చారని తెలిపారు. కుల, మత, ప్రాంతీయ విద్వేశాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపు కోవడమే వైసిపికి, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు వచ్చిన విద్య అని విమర్శించారు.

**గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రులు అనిత, అనగాని**

టిడిపి కార్యాలయంలో హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ పి అశోక్‌బాబు శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. కార్యాలయానికి వచ్చిన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు.

# వదిలేది లేదంటున్న చెల్లెమ్మ...



**ఏలూరు - సూర్య వాస్తవం:**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తనకు తాను ఏమనుకుంటుందో తెలియదు. వైఎస్ లెగసీ తనకే ఉందన్న భ్రమలో ఆమె ఉన్నట్లు కనపడుతుంది. అన్నపై పోరాటం చేయవచ్చు. ఇరువురి పార్టీలు వేరు కాబట్టి ఎవరూ వ్యతిరేకించరు. కానీ అదే పనిగా అధికార పార్టీ కంటే ఎక్కువగా సోదరుడిపైనా, ఆ పార్టీ పైన విమర్శలు చేస్తుండటం చూస్తే వైఎస్ షర్మిలలో ఫ్రస్టేషన్ పీక్స్‌కు చేరకున్నట్లు కనిపిస్తుంది. ఏ చిన్న అవకాశాన్ని కూడా షర్మిల వదిలిపెట్టడం లేదు. బహుశ అధికార పార్టీ కంటే ఎక్కువగానే విమర్శలు చేస్తుండటం కొంత ఏవగింపుగా మారింది. కేవలం వైసీపీ అభిమానులకు మాత్రమే కాదు. కాంగ్రెస్ పార్టీలోని నేతలు, వైఎస్‌తో సంబంధమున్న ముఖ్యమైన సీనియర్ నేతలు సయితం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.. ప్రజాసమస్యలపై పోరాటం చేసి ప్రజల్లోకి వెళ్లాలి. సోదరుడిని ఓడించాలంటే ఇది మార్గం కాదని వైఎస్ షర్మిలకు సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఎవరు చెప్పినా ఆమె ఏకైక లక్ష్యం. జగన్ తిరిగి ముఖ్యమంత్రి కాకూడదనేలా అనిపిస్తుందని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలోని కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆస్తుల వివాదాలే ఈ కక్ష్య లకు కారణం కావచ్చు. ఆస్తి పంచి ఇవ్వకపోవడం జగన్ తప్పు కావచ్చు. అయితే అది కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి, సన్నిహితులు, బంధువుల మధ్య రాజీ కుదుర్చుకోవాల్సిన అన్నా చెల్లెళ్లు ఇద్దరూ ఆగర్భ శత్రువులుగా మారారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇక్కడ ఉన్న వీరు కొట్లాడుకుంటూ, వీధి పోరాటాలు చేసుకుంటుంటే కొందరు ఆనందపడవచ్చేమో కానీ పైలోకంలో ఉన్న వైఎస్ ఆత్మ మాత్రం శాంతించిందనే అంటున్నారు. అసలు అధికార పార్టీ తప్పొప్పులను అప్పుడప్పుడు ప్రస్తావిస్తున్నప్పటికీ జగన్ విషయాన్ని పట్టుకుని లాగుతుండటంతో సొంత పార్టీలోనే అసమ్మతి గ్రూపులు బయలుదేరాయి. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చింది సొంత ప్రయోజనాలు కోసమే కాని, పార్టీ బలోపేతం చేయడం కోసం కాదని పార్టీలో ని ముఖ్యనేతలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.

సుంకర పద్మశ్రీ వంటి వారు అయితే ఏకంగా జిల్లాల్లో షర్మిలకు వ్యతిరేకంగా సభలు పెట్టి కార్యకర్తలను ఏకం చేసే పనిలో ఉన్నారు. ఇప్పుడు వైఎస్ షర్మిల జగన్ పర్యటనలకు అనుమతి ఇవ్వవద్దంటూ ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. జగన్ ను జైల్లో పెట్టాలని కోరడం కూడా ఆమె కసికి తార్కాణమని చెప్పాలి. వివేకా ను చంపి సునీత మీద నెట్టేసినోళ్ళకు, సింగయ్యను తొక్కి చంపి ఏఐ గ్రాఫిక్స్ అనడం ఒక లెక్కనా ? అంటూ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. వివేకా హత్య విషయంలో సీబీఐ అన్ని ఆధారాలు చూపుతుంటే సునీత చంపింది అనేటోళ్లకు..టైర్ల కింద తొక్కి గ్రాఫిక్స్ అనక ఏమంటారు ? అని వైఎస్ షర్మిల నిలదీశారు. ఇలా జగన్ వెంటాడమే పనిగా పెట్టుకున్నట్లుందని సొంత పార్టీ నేతలే పార్టీ హైకమాండ్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. హైకమాండ్ కూడా వైఎస్ షర్మిలను పీసీసీ చీఫ్ గా కొనసాగించడంపై పునరాలోచనలో పడినట్లు సీనియర్ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. షర్మిల కంటే చింతామోహన్, హర్షకుమార్ లాంటి నేతలు ఎక్కువగా అధికార పార్టీ నిర్ణయాలను తప్పుపడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## సంపాదకీయం



## ఐక్యరాజ్యసమితి ఏం చేస్తోంది

కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశాల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఈ నెలలో ఇజ్రాయెల్‌- ఇరాన్‌ల మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా నిలువరించే ప్రయత్నాలను ఐరాస చేయడం లేదని విమ ర్శలు వస్తున్నాయి. మానవుని



మనుగడ కోసం వనరులకు మరింతగా అవసరాలు తీర్చేందుకు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని గ్రహాంతరాలకు వెళ్లి మరీ ఖనిజాలు, నీటి వనరులు తదితర ప్రకృతి వనరులు కనుగొనే ప్రయత్నం చేస్తుంటే అదే పరిజ్ఞానం వినియోగించుకొని భూమండలంలో కొన్ని దేశాలు యుద్ధం పేరుతో విధ్వంసం సృష్టి స్తూ మానవ వినాశనం కోరుకోవటం క్షమించరాని నేరం అసలు యుద్ధం అంటేనే ఒక అనాగరిక చర్య. ఇలాంటి అనాగరిక వ్యవస్థలో వున్న కొన్ని దేశాలను యుద్ధం నివారించేందుకు మరికొన్ని మా నవ సంక్షేమ కార్యక్రమాలకు భిన్నంగా మారకుండా ఉండే లక్ష్యంతో అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) ఏర్పాటైంది.

అయితే కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశాల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్ష క పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఇజ్రాయిల్, హమాస్, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సుమారు రెండేళ్లుగా జరుగు తున్న యుద్ధంలో ఆస్తి ప్రాణ నష్టాలు దా రుణంగా సంభవిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకపోగా ఈనెలలో ఇజ్రాయెల్‌- ఇరాన్ మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా ఐరాస పట్టించుకున్నట్టు కనిపించడం లేదు. పైగా రగులుతున్న రావణకాష్టంలో ఐరాసలో శాశ్వత సభ్యత్వం కలిగిన అగ్రదేశాలు మరింతగా ఆజ్యం పోస్తూ యుద్ధాన్ని ఉధృతం చేసే ప్రయత్నం చేయటం మరింత విషాదకరం.

ఐక్యరాజ్యసమితి స్థాపనకు ముఖ్య కారణం పరిశీలిస్తే అసలు విషయాలు బోధపడతాయి. ఐరాస రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 అక్టోబర్ 24న అధికారికంగా ప్రారంభమైంది. దాని చార్టర్‌ని చైనా, ఫ్రాన్స్, సోవియట్ యూనియన్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, ఇతర దేశాలకు సంతకం చేసి, వారు ఆమోదించిన తరువాత ఉనికిలోకి వచ్చింది.ప్రస్తుతం 75 సంవత్సరాలు గడచినా తొలుత రూపొందించిన చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతిభద్రతలు కాపాడటం, అవసరమైన వారికి మానవతా సహాయం చెయ్యటం వంటివాటితో పాటు మానవ హక్కులు పరిరక్షించటానికి కృషి కూడా ఐరాస ఆధ్వర్యంలో పెద్దగా జరగడం లేదు.

అంతర్జాతీయ చట్టాలను నిలబెట్టే దిశగా ఆశించిన మేర ఆ సంస్థ అంతగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.అంతర్జాతీయ శాంతి కి ముప్పు ఉందా లేదా దురాక్రమణ చర్య ఉందా అని నిర్ణయించడానికి ఏర్పాటైన 15 మంది సభ్యులతో కూడిన భద్రతా మండలి సభ్యులు వుంటారు. అంతర్జాతీయ శాంతి భద్రతలు కాపాడటం ఈ మండలి ముఖ్య భాద్యత. వీరంతా ఒక్కో ఓటును కూడా కలిగి ఉంటారు.వీరు ఆదేశించిన నిర్ణయాలను అన్ని సభ్యదేశాలు పాటించాల్సి వుంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ భద్రతామండలి అంతర్జాతీయ శాంతిభద్రతలను పరిరక్షించటానికి లేదా పునరుద్ధరించటానికి ఆంక్షలు విధించటానికి లేకుంటే బల ప్రయోగం చేసి కాపాడే అధికారాన్ని సైతం కలిగి వుంది. ఈ ఆర్థిక సంవత్సరం ఈ భద్రతామండలిలో సభ్యులుగా మనకు అత్యంత శత్రువైన పాకిస్థాన్‌తో సహా పన్నెండు దేశాలు వున్నాయి.

అవి అల్జీరియా, చైనా, డెన్మార్క్, ఫ్రాన్స్, గ్రీస్, గయాన, పనామా, రిపబ్లిక్ కొరియా, రష్యా, సియెర్రా లియోన్, స్లోవేనియా దేశాలు వున్నాయి. అక్షరమాల ప్రకారం ఒక్కొక్క నెల ఒక్కో సభ్య దేశం మండలి అధ్యక్ష పదవిని నిర్వహించటం జరుగుతుంది.అయినా, ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వ త సభ్యతం కలిగిన చైనా, ఫ్రాన్స్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్‌లు. కాగా ఈ దేశాలు అతిముఖ్య తీర్మానాలకు సంబంధించిన ఓటింగ్‌లో వీటో అధికారం కలిగి ఉన్నాయి. దాంతో ఈ ఐదు దేశాలు 'ఆడిందే అట పాడిందే పాట' అని చెప్పాలి. ఈ శాశ్వత సభ్యత్వం కలిగిన ఐదు దేశాలు రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో మిత్రదేశాలుగా ఉండి ఆ యుద్ధంలో విజేతలుగా నిలిచాయి.నాటి నుంచి ప్రపంచం లోనే అత్యంత శక్తివంతమైన సైనిక దళాలను నిర్వహిస్తున్నాయి. అలాగే, ప్రపంచం లోనే 10 అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుల జాబితాలో ఈ ఐదు దేశాలు వున్నాయి. ఇంకా అనేక మౌలిక సిద్ధాంతాలతో ఏర్పాటైన ఈ ఐక్యరాజ్యసమితిలో సుమారు పదివేల మంది ఉద్యోగులు వివిధ హోదాల్లో పని చేస్తున్నారు.

అయినప్పటికీ యుద్ధం పేరుతో రగులుతున్న పలు దేశాల్లో జోక్యం చేసుకోవటానికి ఐక్యరాజ్యసమితి ముందుకు రాలేని స్థితి. కారణం ఈ ఐదు శాశ్వత సభ్యదేశాలు 'తానా అంటే తందాన అనటమే' అనే ఆరోపణలు వున్నాయి. 2019 జూన్ 13న ఐక్యరాజ్యసమితి వచ్చే 2030 నాటికి ప్రపంచ ఆర్థిక నివేదికను సుస్థిర పరిచే అజెండాని వేగవంతం చెయ్యటానికి సంతకాలు చెయ్యటం జరిగింది. అయితే, సభ్య దేశాలు 2025 నాటికి కూడా సభ్యత్వం చెల్లింపులో జాప్యం చేసిన కారణంగా సమితి ఆర్థిక సంక్షోభంలో వుంది.వీటిలో ముఖ్య సభ్య త్వం కలిగిన యునైటెడ్ అమెరికా తరచూ కావాలని యునైటెడ్ నేషన్స్‌ని ప్రభావితం చెయ్యటానికి సభ్యత్వ చెల్లింపుల్లో ఆలస్యం చేయటంతో ఇతర దేశాలు కూడా దీన్ని అనుకరించి సభ్యత్వం చెల్లించటంలో అల క్ష్యం చెయ్యటం జరుగుతోంది.

ఫలితంగా ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. చివరికి మొత్తం 193 సభ్య దేశాలకుగాను గత మే19 నాటికి కేవ లం 61 దేశాలు తమ బకాయలను పూర్తిగా చెల్లించటంతో కొంత ఆర్థిక స్థితి మెరుగయ్యింది. శాశ్వత సభ్యత్వం వున్న ఐదు దేశాలు మానవాళికి ముప్పు కలిగించే యుద్ధం సంభవించినప్పుడు దానిని నివారించేందుకు జోక్యం చేసుకోవు. కారణం వాటి ఆయుధ ఉత్పత్తుల వ్యాపారం జో రందుకోవాలనేది దాని వెనుక వున్న ప్రధాన లక్ష్యం అన్నది నిపుణుల విశ్లేషణ. ఇవి అన్నీ పరిశీలిస్తే యుద్ధాన్ని ఆపలేని ఐక్యరాజ్యసమితి చేతులు ఎత్తేసినట్టే కనిపిస్తున్నది. 'ఎవరి దారి వారి ని వారు చూసుకోమనే' ఉద్దేశ్యంతో వున్న ఆ అంతర్జాతీయ సంస్థ 'వుంటేమి లేకుంటే నేమి' అని అనేక దేశాలు ప్రశ్నిస్తున్నాయి.

# కమలం ఎందుకో సైలెంట్

**విజయవాడ – సూర్య వాస్తవం, జూన్ 28**

వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగు దేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్‌పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారిందంటున్నారు.

కనీసం రాష్ట్రంలో బీజేపీలో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు. ప్రధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్‌కు వచ్చిన సందర్భంలో నూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు.



పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.. వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు. జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందా యా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్‌గా ఎందు కుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

# హై లెవల్ సరే...కేడర్ సంగతేంటీ

**కాకినాడ – సూర్య వాస్తవం, జూన్ 28**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ మధ్య తరచూ ఒక వ్యాఖ్య చేస్తున్నారు. కూటమిని ఎవరూ విడదీయలేరంటున్నారు. తమ మిత్రత్వాన్ని చెడగొట్టే పనిచేయలేరని అంటున్నారు. కరెక్టే.. టీడీపీ, జనసేన, బీజేపీ 2029 ఎన్నికల్లో కూడా కలసి పనిచేస్తాయి. అందులో ఎవరికీ పెద్దగా సందేహం లేదు. ఎందుకంటే 2024 లో జరిగిన ఎన్నికల్లోనే వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయంటే వచ్చే ఎన్నికల్లో విడిపోతే పడిపోక తప్పదని ముగ్గురికీ తెలుసు. చంద్రబాబు నాయుడు కానీ, నరేంద్ర మోదీ కావచ్చు.. పవన్ కల్యాణ్ అనుకోవచ్చు. తాము ముగ్గురం కలసి ఉంటే విజయం మరొసారి ఖాయమన్న విశ్వాసం ముగ్గురిలోనూ కనపడుతుంది. అందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ మరొకసారి కలిసే పోటీ చేస్తామని చెబుతుండం, జగన్ అధికారంలోకి రానివ్వబోమని చెబుతుండటాన్ని అర్థం చేసుకోవచ్చు.

అయితే ఇది వింటానికి చాలా బాగుంటుంది. పవన్ కల్యాణ్ చెప్పినట్లుగానే సినిమాల్లో ఆ డైలాగులు బాగుంటాయి. బయట అంటే తొక్కి నారతీస్తాం అని హెచ్చరించారు. అలాగే స్టేజీ పై మాట్లాడిన మాటలు బాగానే ఉంటాయి. విజయం తమదేనని, కూటమి విడిపోదని చెప్పుకోవచ్చు. కానీ వేదిక కింద పరిస్థితి ఏంటన్నది పవన్ కల్యాణ్ కు అర్థమవుతుందా? అని ఆ పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. తన సొంత పార్టీ నేతలపైనే అనుమానంతో పవన్ కల్యాణ్ ఒక కన్నువేసి ఉంచడమే కాకుండా సర్వేలు కూడా చేయించుకోవడం చూస్తుంటే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఎంత మాత్రం ఉందో తెలుసుకునే ప్రయత్నం అయినా ఉండాలి. లేకుంటే వారి గురించి ప్రజలు




ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలన్న తపన కావచ్చు మోదీ.. పవన్... చంద్రబాబు ఈ ముగ్గురు కలసి నడుస్తారు. పోటీ చేస్తారు కూడా. అందులో వివాదమే లేదు. కానీ కిందిస్థాయి క్యాడర్ కదా కలసి నడవాల్సింది. సామాజికవర్గాలు కదా కలసి పనిచేయాల్సింది. ద్వితీయ శ్రేణి నేతలు కదా కట్టడిగా ఉండాల్సింది. కానీ ప్రస్తుతం ఏడాదిలోనే కూటమి పార్టీల్లో మూడింటిలో క్యాడర్ సంతృప్తిగా లేదు. కొద్దో గొప్పో కొంత శాతం ఎక్కువగా క్యాడర్ సంతోషంగా ఉంది తెలుగుదేశం పార్టీలోనే. ఎందుకంటే పనులు జరుగుతున్నవి వారికే. కాంట్రాక్టులు దక్కుతున్నవి వారికే. చిన్నచిన్న పనులతో పాటు నామినేటెడ్ పోస్టులు కూడా అత్యధికంగా చేజిక్కించు కుంటున్నది తెలుగు తమ్ముళ్లే. అందుకే తెలుగుదేశం పార్టీలో యాభై శాతం క్యాడర్ సంతృప్తి కరంగానే ఉంది. ఇక జనసేన విషయానికి వస్తే తాము గెలిచిన 21 నియోజకవర్గాల్లో. గెలిపించిన 154 నియోజకవర్గాల్లో సంతృప్తికరంగా లేరు. అసలు నిజం చెప్పాలంటే జనసేన ఎమ్మెల్యలు ఉన్న చోట వారికంటే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జులకే పనులు ఎక్కువగా జరుగుతున్నట్లు ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అని లేదు. దాదాపు 175 నియోజక వర్గాల్లో మూడు పార్టీల క్యాడర్ మధ్య సఖ్యత లేదు. కలుపుకుని పోవాలని ప్రయత్నించే నేత లేరు. అలాగే ద్వితీయ శ్రేణి నేతల్లోనూ కలసి ఉందామన్నధ్యాస లేదు. ఒకరిపై ఒకరు కసి, పగ పెంచుకునే స్థాయికి వచ్చారు. ఏడాదిలోనే ఇలా ఉంటే ఇక మీ ముగ్గురు పైన కలసి లాభమేముందయ్యా అని సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి జనసేనాని పైన.

# అధికార పార్టీకి అనుకూలంగా నియోజకవర్గాలు...

**విశాఖపట్టణం – సూర్య వాస్తవం**

ఏపీలో నియోజకవర్గాల పునర్వి భజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దేశవ్యాప్తంగా వచ్చే ఏడాది జనగణన ప్రారంభం కానుంది. దాంట్లోనే కుల గణన కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. దీంతో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్రం దృష్టి పెట్టే అవకాశం ఉంది. సాధారణంగా అధికార పార్టీ తమకు అనుకూలంగా నియోజక వర్గాల పునర్విభజన చేప ట్టడంలో కొంత వరకు సక్సెస్ అవు తుంది. ప్రస్తుతం ఎన్డీ ఏలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో కూటమికి అనుకూలంగా పునర్వి భజన జరుగుతుందన్న టాక్ నడుస్తోంది. 2009లో చివరిసారిగా నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పట్లో అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగినట్లు వార్తలు వచ్చాయి. 2009లో రెండోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పునర్విభజన దోహద పడిందన్న టాక్ నడిచింది. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పట్లో నవ్యాంధ్రప్రదేశ్లో నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని విభజన హామీల్లో సైతం పొందుపరిచారు. అయితే జనగణనతో పాటు కుల గణన జరగకపోవడంతో నియోజక వర్గాల పునర్విభజన చేయలేకపోయారు.

వాస్తవానికి 2011లో జనగణన జరిగింది. సరిగ్గా పదేళ్లకు అంటే 2021లో జనగణన జరగాల్సి ఉంది. కానీ కరోనా కారణంగా అప్పట్లో జనగణన జరగలేదు. ఇప్పుడు తాజాగా జనగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. 2026లో జన గణన పూర్తి చేసి.. వెంటనే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నిర్ణయించింది. అంటే 2029 నాటికి కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగనున్నాయి




అన్నమాట.ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 25 పార్లమెంట్ స్థానాలు కొనసాగుతున్నాయి. పునర్విభజనతో 225 కు అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. పార్లమెంటు సీట్లు సైతం పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. అయితే జనగణన తరువాతే దీనిపై స్పష్టత రానుంది. ప్రస్తుతం ఉన్న 25 లోక్సభ స్థానాలను ఒక్కో జిల్లాగా మార్పు చేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజనతో ఆరు నుంచి 8 వరకు ఎంపీ స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు ఎస్సీ ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలు సైతం పెరిగే అవకాశం కనిపిస్తోంది. అదే సమయంలో ఎస్సీ రిజర్వు నియోజక వర్గాలు జనరల్ కానున్నాయి. అయితే నియోజకవర్గాల పునర్విభజన తమకు లాభం అంటే తమకు లాభం అని రాజకీయ పార్టీలు చెప్పుకుంటున్నాయి. అయితే అధికార పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగే అవకాశం ఉంది. దాదాపు 50 సీట్లు పెరగడంతో కూటమి పార్టీల మధ్య సర్దుబాటు ఆ స్థాయిలో ఉండనుంది. అటు విపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం ఆశావాహులకు అవకాశాలు ఇచ్చేందుకు ఒక అవకాశంగా భావిస్తోంది.

అయితే అధికార పార్టీ కచ్చితంగా రాయలసీమ వంటి ప్రాంతాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటుంది. సామాజికపరంగా పట్టున్న నియోజకవర్గాల్లో మార్పులకు ప్రయత్నిస్తుంది. 2009లో అలానే చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు అటువంటి పరిస్థితి వస్తుందని కూడా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## విజయలక్ష్మికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

### - రాజగోపాల్ రెడ్డి కుటుంబాన్ని ఓదార్చిన బీజేపీ నాయకులు కాపు రామచంద్రారెడ్డి



**రాయదుర్గం - సూర్య వాస్తవం, జూన్ 28:** రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత బీజేపీ నాయకులు కాపు రామచంద్రారెడ్డి విజయలక్ష్మి కి నివాళులర్పించారు. కనేకల్ మండల మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ సతీమణి విజయలక్ష్మి అనారోగ్యంతో బెంగళూరులో మృతి చెందారు. ఆమె మృతిని తెలుసుకున్న కాపు రామచంద్రారెడ్డి గరుడు చెడు గ్రామానికి చేరుకొని ఆమె పార్తివగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను కాపు రామచంద్రారెడ్డి ఓదార్చారు. ఈ సందర్భంగా కాపు రామచంద్రారెడ్డి విజయలక్ష్మి మరణించడం బాధాకరమని, ఆ కుటుంబానికి భగవంతుడు శక్తిని ప్రసాదించి ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని కోరుకున్నారన్నారు. అనంతరం విజయలక్ష్మి పార్థివ దేహాన్ని ( పాడే మోస్తూ) స్మశాన వాటిక వరకు వెళ్లి ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కాపు అనుచరులు, ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లారీని ఢీకొన్న కారు

### - ఒకరి మృతి, నలుగురికి గాయాలు




**పెళ్లకూరు - సూర్య వాస్తవం, జూన్ 28:** నాయుడుపేట నుండి పూతలపట్టు వైపు వెళ్లే జాతీయ రహదారి -71పై చెంబేడుపాలెం వద్ద తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వస్తున్న కారు అదుపుతప్పి లారీని ఢీకొంది. కారులో ఐదుగురు ప్రయాణిస్తుండగా, వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలు, ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని 1033 ఎన్ హెచ్ ఐ అంబులెన్స్ ద్వారా ఎంజీఎం శ్రీకాళహస్తి ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో సరస్వతి (50) ను మెరుగైన చికిత్స కోసం రేణిగుంట అమర హాస్పిటల్‌కు తరలించుతున్న సమయంలో మార్గమధ్యలోనే ఆమె మృతి చెందింది. మృతురాలు కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.

## మదనపల్లి, కర్ణాటక సరిహద్దులో కారు ఢీ

### - ప్రకాశం జిల్లా యువకుడు దుర్మరణం



**మదనపల్లె - సూర్య వాస్తవం, జూన్ 28:** అన్నమయ్య జిల్లాలోని మదన పల్లె - కర్ణాటక సరిహద్దులోని బార్డర్ చెక్ పోస్టు వద్ద శనివారం కారు ఢీకొట్టి ప్రకాశం జిల్లా యువకుడు మృత్యు వాత పడ్డాడు. ఘటనకు సంబం ధించి మదనపల్లె తాలూకా ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల మేరకు.. ప్రకాశం జిల్లా, పెద్ద చెర్లో పల్లి మండలం, మురగామి గ్రామంలోని 2-24 మురుగుమ్మి వీధిలో కాపురం ఉంటున్న పెద్దిరెడ్డి ఎరుకలయ్య కొడుకు పి.వీరారెడ్డి (32) రెడ్ పల్సర్ బైకులో బెంగుళూరుకు బయలుదేరాడు. స్కూటర్ మార్గ మధ్యంలోని మదనపల్లి, కర్ణాటక సరిహద్దున ఉన్న బార్డర్ చెక్పోస్ట్ వద్ద కారు బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో వీరారెడ్డి తీవ్రంగా గాయపడగా స్థానికుల సమాచారంతో బాదితున్ని రాయల్పాడు108లో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో డాక్టర్లు చికిత్స అందిస్తుండగా, మృతి చెందాడు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## కర్ణాటక సరిహద్దులో రోడ్డు ప్రమాదం

### - ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు



**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 28:** అన్నమయ్య జిల్లాలోని కర్ణాటక - మదనపల్లె సరిహద్దులో శనివారం రోడ్డు ప్రమాదం జరిగి, ఇద్దరు కర్ణాటక వ్యక్తులు తీవ్రంగా గాయ పడ్డారు. ఘటనపై రాయల్పాడు పోలీసుల కథనం మేరకు.. శ్రీనివాస పురం తాలూకా రాయల్పాడు గౌనువారి పల్లెకు చెందిన గిరీష్(38), గౌనుపల్లెకు చెందిన మంజునాథ్(45) బైకులో మదన పల్లెకు వస్తుండగా, కర్ణాటక సరిహద్దులో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి తీవ్రంగా గాయపడ్డారు. బాధితు లను కర్ణాటక 108 లో స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించి, చికిత్స అనంతరం కోలార్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని రాయల్పాడు ఎస్ఐ తెలిపారు.

## వైసీపీ మైనారిటీ సీనియర్ నేత బేపారి బషీర్ ఖాన్‌ను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 28:** రాయచోటి పట్టణానికి చెందిన ప్రముఖ వైసిపి మైనారిటీ సీనియర్ నేత బేపారి బషీర్ ఖాన్ ను శనివారం వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. వారి కుమారుడు బేపారి మహమ్మద్ ఖాన్‌తో ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ సిపి నాయకులు షబ్బీర్, గౌస్ ఖాన్, అన్న సలీం, రియాజ్, ఖలీల్, కొత్తపల్లె ఇంతియాజ్, బేపారి అసద్, ఖలీల్ బేగ్ తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకోండి


### - ఎమ్మెల్యే సునీత




**రాప్తాడు - సూర్య వాస్తవం, జూన్ 28:** ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులను తగ్గించుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంపై ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్ తో పాటు ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంపై గృహ వినియోగదారులకు అవగాహన కల్పించాలి అని అన్నారు. సోలార్ ప్యానెళ్లను అమర్చుకోవడానికి అనువైన పైకప్పు ఉన్న ఇళ్లను గుర్తించాలి. గృహాలతో పాటు ప్రభుత్వ భవనాలు పాఠశాలలు కళాశాలలు తదితర వాటిపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేసుకుంటే కలిగే ప్రయోజనాల గురించి వివరించాలన్నారు. కనీసం పది చదరపు మీటర్లు లేదా వంద చదరపు అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలి. నెలకు 120 యూనిట్ల విద్యుత్తును వినియోగిస్తే రూ.1000కి పైగా బిల్లు వస్తోంది. అయితే సోలార్ రూఫ్‌టాప్‌తో రూ.338కి ఖర్చు తగ్గుతుందన్నారు. 2 కిలోవాట్ సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60 శాతం 2 నుంచి 3 కిలోవాట్ సామర్థ్యం సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40 శాతం సబ్సిడీని 3 కిలోవాట్ వరకూ రూ.78వేల వరకూ కేంద్ర ప్రభుత్వం రాయితీగా అందిస్తుందన్నారు. ఈ పద్ధతిలో ఇంటి పైకప్పు నుంచే విద్యుదుత్పత్తి చేసుకోవచ్చు. ఇంటి అవసరాలు తీరిన తర్వాత మిగిలిన విద్యుత్తుతో అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# బనకచర్లతో గేమ్‌చేంజర్ అని ఊదరగొడుతున్న ప్రభుత్వం

### - వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 28:** రాష్ట్రంపై లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని గాలికొదిలేసి కమీషన్లు, అవినీతి దందాలు చేసి స్వంత లాభం కోసం కేవలం అమరావతి కోసం ఖర్చుపెడుతున్నారని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టడంలో తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బనకచర్ల అనే కొత్తసినిమా చూపిస్తానంటున్నావ్..? దానికి క్లాప్ ఎప్పుడు కొట్టేది లేదు. ఆ సినిమా హిట్ అయ్యేది లేదు..? రాయలసీమ ప్రజలను ఊరించడానికే బనకచర్ల డ్రామా అని చెప్పారు. 83 వేల కోట్లు కాదు గడికోట రిజర్వాయర్ నుంచి కాలేటివాగు మీదుగా చేపట్టిన ప్రాజక్టు ద్వారా ప్రతి ఇంటికి కులాయి పథకాన్ని మేము ప్రారంభిస్తే ఇప్పటివరకు ఈ ప్రభుత్వం దానిని ముందుకు తీసుకెళ్ళలేదని ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విలేకరులకు వివరించి చెప్పారు. రాష్ట్రానికి రాజధాని అవసరమే, అమరావతికి మేము వ్యతిరేకం కాదు. మిగిలిన ప్రాంతాలను గాలికొదిలేయడాన్ని ప్రశ్నిస్తున్నామని అన్నారు. అమరావతి పేరుతో లక్షల కోట్లు దోచుకోంటున్నారు, వాటిని నిలదిస్తున్నామని ఆయన చెప్పారు. అప్పేమొ రాష్ట్రం మొత్తం మీద, అభివృద్ధి కేవలం అమరావతి మీద? ఇదెక్కడి న్యాయం చెప్పండి అని ఆయన అన్నారు. రాయలసీమ లోని యూనివర్సిటీ లో, ప్రభుత్వ కార్యాలయాలు తరలించుకుపోవడం సరైంది కాదంటున్నామని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాచ్ భాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, కౌన్సిలర్లు గౌస్ ఖాన్, రియాజ్, షబ్బీర్, జానం నాగేంద్ర, సుగవాసి శ్యామ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు

### - పత్తికొండ జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన




**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 28:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందజేయాలని బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ గోవర్ధన్ నాయుడు అన్నారు. శనివారం పత్తికొండలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల హెడ్మాస్టర్ శ్రీదేవి, విద్యార్థినులతో మాట్లాడి మెనూ ప్రకారంగా భోజనం అందుతుందా అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి పార్టీ నాయకులు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద విద్యార్థుల ప్రయోజనార్థం వారి ఆరోగ్యాన్ని సంరక్షించాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు కూడా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్నం భోజనాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో నిర్దేశించిన మెనూ ప్రకారంగా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో మంచిగా రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండి మల్లికార్జున, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, మాజీ మండలాధ్యక్షుడు శంకరయ్యాచారి, లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ భాస్కర్ ,పార్టీ నాయకుడు నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూను రెండవ అధికారిక భాషగా

# ప్రకటించింది టీడీపీ ప్రభుత్వమే

### - డీఎస్సీ నిర్వహించి ఉర్దూ అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే

### - మంత్రి రాంప్రసాద్ రెడ్డి కృషితో మైనార్టీ మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష



**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 28:** ఉర్దూ ను రెండవ అధికారిక భాషగా ప్రకటించిం ది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అని టిడిపి రాష్ట్ర కార్యదర్శికుప్పంఅసెంబ్లీ నియోజకవర్గం పరిశీలికుడు గాజుల ఖాదర్ భాషాఅన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషితో రాయచోటిలో త్వరలో మైనార్టీ లకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలు, ఉచితంగాకంప్యూట ర్ శిక్షణ కార్యక్రమం ఉన్నత విద్యాభ్యాసం కొరకు వెళ్లేవారికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుం దని చెప్పారు. కర్నూలు జిల్లా నందు120 ఎకరాలలో మౌలానా అబ్దుల్ హక్ యూనివర్సిటీ నీ స్థాపించిన ఘనత చంద్రబాబు నాయుడు కేదక్కుతుందని అని చెప్పారు. ఉర్దూ అధ్యాపకులకు అనేక రకాలుగా ప్రోత్సహించి ఎవరై తే విద్యలో బాగా రాణిస్తున్నా రు వారికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చి వారినిఘనంగా సత్కరించడం జరిగింది. ప్రత్యేక డిఎస్సీ నిర్వహించి ఉర్దూ అధ్యాపకుల పోస్టులను కూడా భర్తీ చేసింది చంద్రబాబు పరిపాలనలోనే అని ఆయన గుర్తు చేశారు. రాయచోటిలో ఉన్న ఉర్దూ లైబ్రరీకి ఆకస్మికంగా తనిఖీ. చేయుటకు వచ్చిన ప్రభుత్వ ఉర్దూ డైరెక్టర్, హచ్ కమిటీ ఈవో గౌస్ ని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి హిదయతుల్లా ని షాలువ కప్పి సత్కరించి ఉర్దూ లైబ్రరీని అభివృద్ధి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ ఖాదర్, తెలుగుదేశం పార్టీ నాయకులు రోఫా రాజు, మస్తాన్, హైదర్, సలీం, అత్తర్ చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## పంటలను రైతు సంస్థలకే అమ్మండి

### - సీఓఓ మురళి



**రాప్తాడు - సూర్య వాస్తవం, జూన్ 28:** రైతులు పండించే పంటలను రైతు సంస్థలకే అమ్మాలని సిఓఓ మురళి పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ 9వ వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు మండల రైతు సంస్థలో మొత్తం 487 మంది వాటాదారులు ఉన్నారని తెలిపారు. 2024 - 2025 వార్షిక సంవత్సరంలో రైతు సంస్థ లో జరిగిన వ్యాపార ఆర్థిక లావాదేవీలు ఆడిట్ నివేదికను పంటలు కొనుగోలు అమ్మకాలు వివరాలను వాటాదారులకు తెలియజేశారు. అలాగే నూతన పాలకవర్గంను ఎన్నుకున్నారు. ఎఎఫ్ ఏకాలజీ సంస్థ సహకారంతో ఈ రైతు సంస్థను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. రైతులు పండించిన పంటలను రైతు సంస్థలకే అమ్మాలి. మనమందరం రైతు సంస్థలను బలోపేతం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎడిఎల్ కోఆర్డినేటర్ రుద్రయ్య అగ్రికల్చర్ స్పెషలిస్ట్ వీరభద్రారెడ్డి టీం లీడర్ ఓబుళపతి ఏఈఏ శామీర్ మేనేజర్ కళ్యాణ్ కుమార్ రైతు సంస్థ సీఈవో మంజునాథ్ మోహన్ అనూష నారాయణ స్వామి ఎస్‌టిఓలు చౌడయ్య మల్లేశు సబిహా అపర్ణ మల్లికార్జున వాటాదారులు ప్రజలు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ సమస్యల పరిష్కారానికి మంత్రి, ఎంపీ చర్చలు

### - రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



**రాయచోటి, విజయవాడ - సూర్యవాస్తవం, జూన్ 28:** ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ సమక్షంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని శనివారం మంత్రి క్యాంపు కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా లారీ ఓనర్లు తమకు ఎదురవుతున్న ప్రధాన సమస్యలు క్రషర్ పరిశ్రమపై ఆధారపడి నడిచే లారీ వ్యాపార పరిస్థితులు, పెట్రోల్ ధరల పెరుగుదల వల్ల వ్యయ భారం, టోల్ గేట్ల వద్ద వేధింపులు, రోడ్ గ్రాంట్లు ఆలస్యం, ఏటీ ఎస్ నెంబర్‌ల కారణంగా ఎదురవు తున్న సమస్యలను మంత్రి కి విన్నవించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమస్యలను గమనించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రవాణా రంగాభివృద్ధికి అవసరమైన విధానాలను రూపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చాలి

### - బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్ర చర్ల హారి డిమాండ్



**తాడిపత్రి - సూర్య వాస్తవం, జూన్ 28:** దక్షిణ భారత వాల్మీకి ట్రస్ట్ చైర్మన్ బెంగళూరులో నివాసం ఉన్న వాల్మీకి రంగనాయకులు సత్ సంకల్పంతో ఆంధ్ర ప్రదేశ్ వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ అంశం కోసం మా ఇంటికి వచ్చి మా ఆతిథ్యం స్వీకరించి వాల్మీకి క్యాలెండర్, పోస్టర్, పాంప్లెట్స్ స్టిక్కర్స్, పాకెట్ టాగ్స్ ప్రప్రథమంగా మాతో ఆవిష్కరించినందుకు సత్కరించి ధన్యవాదాలు తెలియజేస్తూవాల్మీకి జాతి బిడ్డలుగా ఎవరు ఏ మంచి కార్యక్రమం చేసినా ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలియజేస్తున్నా మన్నారు. మన వాల్మీకులందరి ఆశా శ్వాస ధ్యేయం బిడ్డల భవిష్యత్తు అయిన వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ అంశం కోసం రాష్ట్రంలో ఉన్న వాల్మీకులందరూ ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని తెలియజేస్తున్నాం. జై వాల్మీకి, జై జై వాల్మీకి అంటూ నినాదాలు చేశారు.

## 25వ రోజుకు చేరుకున్న మదనపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె

### - చెవిలో పూలు పెట్టుకుని కార్మికుల నిరసన




**మదనపల్లి - సూర్య వాస్తవం, జూన్ 28:** మదనపల్లె మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె శనివారం 25 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 52 రోజులుగా సమ్మె చేస్తున్న నిన్నటి దినం విజయవాడలో గల సీడీయంఏ ఆఫీసును కార్మికులు ముట్టడించిన కూడా తమ సమస్యలను పట్టించుకోకుండా వివిధ కారణాలు చెప్పి మాకు చెవిలో పూలు పెట్టే కార్యక్రమం చేస్తున్నందున తాముకూడా చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలుపుతున్నామని చెప్పారు. ఇప్పటికైన ప్రభుత్వం కాలయాపన చేయకుండా తమ న్యాయ మైన డిమాండ్లు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అన్ని కార్మికులకు వర్తింప జేయాలని అలా చేయని పక్షంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శనివారం రాత్రి నుండి స్ట్రీట్ లైట్లు నిలుపుదల చేస్తామని 30 వ తేదీ నుండి నీటి సరఫరా బంద్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జేఏసీ నాయకులు ఎస్ కె రెడ్డప్ప, నాగరాజు, బాబు, బాలకృష్ణ, గోపాలకృష్ణ, సజాద్,కుమార్, రాజేశ్వరి, కన్నయ్య, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# ఎవర్ని రీకాలింగ్ చేయాలో ప్రజలకు బాగా తెలుసు

- అందుకే మీకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు
- వైసీపీ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన
- మేము ఇచ్చిన హామీలు నెరవేర్చాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తాం



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 28:** ఎవర్ని రీకాలింగ్ చేయాలి ఎవర్ని ఎక్కడుంచాలన్నది ప్రజలకు బాగా తెలుసునని అందుకే మీకు ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ నాయకులు చేపట్టిన రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంపై ఆయన తీవ్రంగా స్పందించారు. మేము ఎన్నికల ముందు ఏం హామీలు ఇచ్చాము ఏవి నెరవేరుస్తున్నామన్నది. మాకు స్పష్టత ఉందని అలాగే ప్రజలకు కూడా బాగా తెలుసునని ఎమ్మెల్యే కామెంట్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ఐదు సంతకాలు కీలకమైన హామీలు నెరవేర్చేలా చేశారన్నారు. ఇందులో మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి వాటిని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం పథకం కూడా అమలు చేస్తున్నామని.. అలాగే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి కూడా అమలు కాబోతున్నాయన్నారు. ఇవన్నీ తట్టుకోలేక రీకాలింగ్ అంటూ కొత్త నాటకాలకు వైసీపీ నాయకులు తెర లేపారన్నారు. సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నా రన్నారు. మేము ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగు తున్నామని అదే మీరు కుట్రలతో ప్రజల వద్దకు వెళ్తే వారే మీకు తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. ఓ వైపు పరామర్శల పేరుతో జగన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలను బలి తీసుకుంటున్నారని ఇంకోవైపు ఆ పార్టీ నాయకులు గతంలో చేసిన తప్పులకు వరుసగా జైలు బాట పడుతున్నారని దగ్గుపాటి విమర్శలు చేశారు. ప్రజల్లో రోజు రోజుకీ మరింత పలుచన అవుతున్నామనే భావనతో ప్రభుత్వంపై ఏదో ఒక దుష్ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో రీకాల్ అంటున్నారన్నారు. ప్రజలు వీటిని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

# రైతుల ఆనందమే చంద్రబాబు లక్ష్యం

### - రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేసిన రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు









**రాయదుర్గం - సూర్య వాస్తవం, జూన్ 28:** రైతుల కుటుంబాలు ఆనందంగా జీవించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామంలో శనివారం జరిగిన ఉచిత కంది విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యేకి ఆలోచన వస్తే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు కళ్ళల్లో ఆనందం చూడడానికి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రైతుల కోసం అమలు చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం సాధారణంగా వేరుశనగలో అంతర్ పంటగా ఆముదం, కందిని ప్రతి 7 సాల్లల్లో ఓ సాలు వేసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఒకవేళ ఏదైనా కారణంతో పంట నష్టపోతే మరో పంట ద్వారా కనీసం పెట్టుబడి ఖర్చయినా దక్కుతుందన్న ఉద్దేశంతో రైతులు ఈ విధానాన్ని అనుసరిస్తారన్నారు. కంది సాగును ప్రోత్సహించాలన్నే ఉద్దేశంతో ప్రతి రైతుకు నాలుగు కిలోలు చొప్పున కంది విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించారన్నారు. ప్రస్తుత సీజన్లో అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు రూ. 1.07కోట్ల, రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 11.90 లక్షల విలువైన విత్తన కందులు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది మంచి పంటలు పండించి అధిక దిగుబడితో ప్రతి రైతు లాభాలు గడించాలని ఆశాభావం వ్యక్తపరిచారు.

రైతు కుటుంబాలు ఆనందంగా జీవించాలనే సంకల్పంతో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సబ్సిడీ పథకాలను తిరిగి ప్రారంభిస్తోందన్నారు. రైతుల ప్రయోజనం కోసం గత టీడీపీ ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ శాఖల ద్వారా 117 పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు.గత వైకాపా పాలనలో వాటన్నింటినీ నీరుగార్చారని ఆరోపించారు. అంతే కాకుండా రాష్ట్రంపై రూ. 10లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోపిందన్నారు. బయట ఎక్కడ అప్పులు కూడా పుట్టకుండా రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో... ప్రభుత్వాన్ని అభివృద్ధి వైపు నడిపించటం ఎంత కష్టమో అర్థం అవుతోందన్నారు. కూటమిపై విశ్వాసంతో గత ఎన్నికల్లో ప్రజలు అనూహ్య మెజార్టీ ఇచ్చారన్నారు. ఆ విశ్వాసాన్ని నిలుపుకోవడానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. కేంద్రం వద్ద తనకున్న పలుకుబడి, అనుభవంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకుపోతున్నారన్నారు. గ్రామాల్లో సీసీ రహదారులు గోకులం షెడ్లు ఏర్పాటు చేసుకొంటున్నా మన్నారు. పాడి రైతులకు సబ్సిడీ పై పశుగ్రాసం అందచేయటం జరుగుతుందన్నారు.

పల్లె ప్రాంతాల అభివృద్ధికి, ముఖ్యంగా రైతుల జీవితాల్లో వెలుగులు నింపటానికి గతంలో ఆగిపోయిన అనేక పథకాల అమలుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మీ అందరి ఆశీసులు ఎల్లవేళల ఉండాలని కోరారు. కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి, వైస్‌చైర్మన్ దానవేంద్ర, కాలవ సన్నన్న వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాన రోడ్లపై ప్రమాదాలు జరగకుండా చూడండి

### - పట్టణ ప్రధాన రోడ్లపై పశువుల సంచార బెడదను తక్షణమే పరిరక్షించండి : గౌని ప్రతాప్ రెడ్డి



**రాయదుర్గం - సూర్య వాస్తవం, జూన్ 28:** రాయదుర్గం పట్టణంలోని ప్రధాన రోడ్లపై పశువులు, కుక్కలు, పందులు, గాడిదల సంచారంతో విసుగు చెందిన స్థానిక ప్రజలు. రోజూ ఎక్కడో ఒకచోట ప్రాణాల మీదకి తెస్తున్న కుక్కలు ఆవుల విచ్చలవిడి తిరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోలేదని బిసివై రాయదుర్గం అధ్యక్షులు గౌని ప్రతాపరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గౌని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతిలోని ప్రధాన రోడ్డుపై ఈరోజు కొన్ని ఆవులు మనిషి పై చేసిన దాడి ఘటనకు సంబంధించిన వీడియో ప్రజలను ఎంతో భయాందోలనాలకు గురి చేసే విధంగా ఉందన్నారు. ఇలాంటి ఘటనలు రాయదుర్గంలో జరగకముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలను పాడాలని గౌని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. వారం క్రితం కనేకల్ రోడ్డులో ఓ వృద్ధురాలిపై ఐదు కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రాణాల మీదకు వచ్చేలోగా సంబంధిత అధికారులు వీటిపై శ్రద్ధ వహించి కట్టడి చేయాలని కోరారు. ప్రధానంగా లక్ష్మీ బజార్, కణేకల్ రోడ్డు, బళ్లారి రోడ్డు,. అనంతపురం ప్రధాన రోడ్లపై గాడిదలు, ఆవులు సంచరిస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. చాలా సార్లు పలు రాజకీయ పార్టీల వారు, కొన్ని ప్రజా సంఘాలు వినతి పత్రాలను అందజేసినా కూడా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెట్టినట్లుండటం ఎందుకని ఆయన ప్రశ్నించారు, విక్యారియస్ లియాబిలిటీ అనే ఒక చట్టం ప్రకారం ఇలాంటి సంఘటనలు జరిగితే ప్రభుత్వంతో పాటు, ప్రభుత్వ అధికారులు కూడా బాధ్యులవుతారన్న విషయాన్ని సంబంధిత అధికారులు గుర్తేరిగి వెంటనే ఆ పశువుల, ఇతర జంతువుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రాయదుర్గం పట్టణ ప్రజలను జంతువుల బారినుండి కాపాడాలని మున్ముందు జరగబోయే ప్రమాధాల్ని ముందాలోచనతో అరికట్టాలని ఆయన సూచించారు, లేని యెడల సంబంధిత అధికారులకి తానే లీగల్ నోటీసులు పంపుతానని హెచ్చరించారు.

# రాయచోటిలో పర్యటించిన మంత్రి సతీమణి హరితమ్మ, రాహుల్ రెడ్డి

### - వార్డులలో మౌలిక సదుపాయాలపై ఆరా



**రాయచోటి - సూర్య వాస్తవం, జూన్ 28:** రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ శనివారం రాయచోటి పట్టణం లోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల పరిస్థితులపై స్థానికులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా వంటి అంశాలపై ప్రజల అభిప్రాయాలను ఆరా తీశారు. ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హరితమ్మ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పలు వార్డులలోపర్యటించిన మంచిది సతీమణి హరిత అమ్మకు ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు పలు స్థానిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనమల ఖాదర్ వల్లి, రాజంపేట పార్లమెంటరీ కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే చలపతి, మన్సూర్, సయ్యద్, ఖాదర్ మోహిద్దీన్, సుజాత, నసీబ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర మాసం మొహర్రం అంటే ఏమిటి ?

**మొ**హర్రం, దీనిని ముహర్రం–ఉల్–హరామ్ అని కూడా పిలుస్తారు. ఇది హిజ్రీ (ఇస్లామిక్) క్యాలెండర్‌లోని మొదటి నెల పేరు, తద్వారా ఇది ఇస్లామిక్ సంవత్సరం యొక్క ప్రారంభాన్ని సూచిస్తుంది. అల్లాహ్ (దేవుని) పేరు జోడించబడిన ఏకైక నెల ఇది. అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) దీనిని 'అల్లాహ్ యొక్క పవిత్రమైన మాసం' అని పేర్కొన్నారు. అందువలన ఇది అత్యంత శుభాల నెల."ముహర్రం" అంటే నిషేధించబడిన అని అర్థం. ఇది యుద్ధం నిషేధిం చబడిన నాలుగు పవిత్ర మాసాలలో ఒకటి అనే వాస్తవాన్ని సూచిస్తుంది. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు అధిక ఆరాధనలో పాల్గొనమని ప్రోత్సహించడం జరుగుతుంది.మొహర్రం ఎందుకు అంత ప్రత్యేకం:దీనిగురించి ఖుర్‌ఆన్ గ్రంథంలో ఆ సృష్టికర్త అల్లాహ్ ఈ విధంగా తెలియజేస్తున్నడు.'

'అల్లాహ్ భూమ్యాకాశాలను సృష్టించిన నాటి నుండి ఆయన నిర్దేశించిన నియామకం (అదృష్టం) ప్రకారం నెలల సంఖ్య పన్నెండు మాత్రమే. వాటిలో నాలుగు పవిత్ర మాసాలు. ఇదే సరైన పద్ధతి. కనుక ఈ నాలుగు నెలలు మీరు ఆత్మవంచనకు పాల్పడకండి. "(ఖుర్‌ఆన్ 9:36)అందువల్ల, అల్లాహ్ దానిని ఎంచుకున్నందున ముహర్రం నెల ప్రత్యేకమైనది. ఈ పవిత్ర మాసంలో 'మీరు మీపై దౌర్జన్యం చేసుకోకండి' అని అల్లాహ్ ఆజ్ఞాపించాడు. దీని అర్థం అంటే మనం మంచి సంకల్పంతో, ధర్మబద్ధమైన ప్రవర్తన కలిగి ఉండి, ఎటువంటి పాప కార్యం జోలికి వెళ్ళకుండా పవిత్రంగా ఉండాలి అని.పవిత్రమైన నాలుగు మాసాలు ఏమిటి?

1) ముహర్రం, 2) రజబ్, 2) ధుల్–ఖదహ్ మరియు 4) ధుల్–హిజ్జాలను అల్లాహ్ పవిత్ర నెలలుగా ఎంచుకున్నాడు.ముహర్రం సమయంలో సిఫార్సు చేయబడిన కొన్ని చర్యలు లేదా ప్రవక్త సాంప్రదాయం ఏమిటి?ముహర్రం నెల సమయంలో వీలైనంత ఎక్కువ ఉపవాసాలు ఉండాలని సిఫార్సు చేయబడింది (అయితే నెల మొత్తం ఉపవాసం ఉండడమనేది కేవలం రంజాన్ కోసం మాత్రమే కేటాయించబడింది అనేది మరువరాదు). అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) ఇలా అన్నారు. 'రంజాన్ తర్వాత ఉత్తమ ఉపవాసం అల్లాహ్ యొక్క పవిత్ర మాసం (ముహర్రం) లోనిది అని (ముస్లిం)వాస్తవానికి, ముహర్రం నెల యొక్క పవిత్రత ఎంతగా స్థిరపడిందంటే అరబ్ దేశంలో ఇస్లాం ధర్మం పరిచయానికి పూర్వం ఆ





అజ్ఞాన రోజుల్లో యూదులు కూడా ఉపవాసం ఉండేవారు. ఆ రోజునే 'ఆషూరా' అంటారు (అది ముహర్రం 10వ తేదీ). ఈ రోజుకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగేదంటే, అల్లాహ్ యొక్క ప్రవక్త మూసా (అ) మరియు ఆయన జాతిని క్రూర చక్రవర్తి అయినటువంటి ఫిరౌను బానిసత్వ బంధనాల నుండి ఆ అల్లాహ్ రక్షించి, విడిపించిన రోజు కాబట్టి.

అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) వారు: "ఆషూరా రోజున ఉపవాసం ఉండటం వల్ల గత సంవత్సరంలో చేసిన చిన్న పాపాలు క్షమించబడతాయని అన్నారు." (ముస్లిం). అందువల్ల, ఈ రోజున ఉపవాసం ఉండాలని సిఫార్సు చేయబడింది.అంతిమ దైవ ప్రవక్త ముహమ్మద్ (స) తన అనుచర సంఘం (ఉమ్మత్) మరియు గ్రంథప్రజల (యూదుల) మధ్య తేడాను కలిగియుండటానికి ముహర్రం యొక్క 10వ తేదీతో పాటు ఒకరోజు ముందు అంటే 9వ తేదీన లేదా తర్వాతి రోజు అంటే 11వ తేదీన కూడా ఉపవాసం ఉండాలని తన అనుచర సంఘానికి సలహా ఇచ్చారు. అంటే ఆషూరా ఉపవాసం ఉండేవారు ముహర్రం నెల యొక్క 9 , 10 వతేదీ రెండు రోజులు (లేదా) 10,11వ తేదీ రెండు రోజులు ఉపవాసం ఉండాలి. ప్రవక్త (స) వారి సాంప్రదాయాన్ని అనుసరించడం అపారమైన ఆశీర్వాదాలను మనపై కురిపిస్తుంది. ముహర్రం నెలలో పైన సూచించిన విధముగా రెండు రోజుల ఉపవాసాన్ని పాటించడంతో పాటు ఈ క్రింది సదాచారణలను చేయడం కూడా చాలా శుభాలను, మేళ్లను కురిపిస్తుంది.

1) నఫిల్ నమాజులు ఆచరించడం.
2) ఖుర్‌ఆన్ పారాయణం (అనువాదంతో),
3) ఆరోగ్యాన్ని ,చక్కబెట్టుకోవడం.
4) అధికంగా దానధర్మాలు చేయడం,
5) అధికంగా తౌబా చేయడం,
6) దైవనామస్మరణ చేయడం,
7) అందరిని చిరునవ్వుతో పలకరించడం,
8) ఇతరులను క్షమించడం
9) అవసరార్థులకు సహాయం చేయడం,
10) ధర్మ సందేశాన్ని ఇతరులకు అందజేయడం,

పవిత్ర ముహర్రం నెలలో పైన తెలియజేసిన మంచి పనులు చేయదగినవి. అయితే బాధాకరమైన విషయం ఏమిటంటే కొంతమంది ముస్లిం సోదరులు ముహర్రం పేరుతొ ఇస్లాం ధర్మానికి లేదా ప్రవక్త ముహమ్మద్ (స) వారి సాంప్రదాయానికి ఏమాత్రం సంబంధంలేని క్రొత్త క్రొత్త విషయాలను చేస్తున్నారు. అవి ఎంత అనాదిగా చేయబడు తున్నప్పటికీ, అధర్మం అధర్మమే అవుతుంది. జిత్తులమారి షైతాన్ యొక్క తెలివి ఏమిటంటే అతను మనతో పాపాన్ని పాపం పేరుతో చేయించడు, పాపాన్ని పుణ్యం పేరుతో చేయిస్తాడు.అనుమతి లేని విషయాలు, క్రొత్తగా అనుసంధానించబడే చెడ్డ ఆచారాలు బిదత్ క్రిందకు వస్తాయి. ఈ విషయంలో ప్రవక్త ముహమ్మద్ (స) పదే పదే ఇలా చెప్పారు: "ధర్మంలో కొత్తగా కనిపెట్టబడిన ప్రతి విషయం బిద్‌అత్ (ఆవిష్కరణ) అవుతుంది, ప్రతి బిద్‌అత్ మార్గభ్రష్టత్వం అవుతుంది, మరియు ప్రతి దారి తప్పేవాడు అగ్ని(నరకం)లోఉంటాడు." (అల్–నిసాయి)కాబట్టి ఈ విషయంలో క్రొత్త పోకడలకు, ఇస్లాం ధర్మానికి సంబంధం లేని ఏ కల్పిత ఆచారాన్ని కూడా మనం పాటించకూడదు. మన ఈ దైవాధిక్కార ఆచరణ ద్వారా పవిత్ర ముహర్రం మాసానికి చెడ్డపేరు తీసుకొనిరాకూడదు. ఈ నెల పాపాలకు దూరంగా ఉండాల్సిన నెల. మరి ఆ నెల పేరు చెప్పుకొనే అధర్మ కార్యాలు చేసి, పాపాలు మూటకట్టుకోవడం అత్యంత తెలివితక్కువ పని మరియు అజ్ఞానం అవుతుంది. కాబట్టి అల్లాహ్ ముందు మనమంతా పశ్చాత్తాపపడి, మన ఆచరణలనుసరిదిద్దుకోవలసిన సమయం ఇది. తాత ముత్తాతల ఆచారాలకన్నా, అల్లాహ్ మరియు ఆయన ప్రియ ప్రవక్త ముహమ్మద్ (స) వారి ఆజ్ఞ్యలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన జీవితం ఇది.

ఆ దైవం మనందరికీ కూడా అటువంటి విశ్వాస సద్బుద్ధిని ప్రసాదించుగాక. తెలిసో, తెలియక ఇప్పటివరకు చేసిన పాప కార్యాలను, అధర్మ చేష్టలను అల్లాహ్ క్షమించి, ఈ క్షణం నుండి ఖుర్‌ఆన్ మరియు ప్రవక్త (స) వారి సున్నత్ (సాంప్రదాయం) ప్రకారం మాత్రమే జీవితాన్ని గడిపే సద్బుద్ధిని, ఆ అదృష్టాన్ని మన చివరి శ్వాస వరకూ కూడా ప్రసాదించు గాక..ఆమీన్.

– ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ బాష, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

## జులై 6న గుర్రం కొండలో

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరు కానున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు దాదా గాంధీ
- పార్టీ నాయకుల సమావేశంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కె బాషా వెల్లడి



**మదనపల్లి –సూర్య వాస్తవం, జూన్ 28:** జులై 6న పీలేరు నియోజకవర్గం గుర్రంకొండలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించడం జరుగుతోందని స్థానిక పార్టీ నాయకుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కె బాషా ప్రకటించారు. శనివారం గుర్రం కొండ లోని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు ఇదయ్ తుల్లా హుస్సేని కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ కె భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ కె బాషా మాట్లాడుతూ జులై నెల 6 వ తేది న జరిగే పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్, పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ ని పూర్తి స్థాయిలో సన్నర్థం చేయాలని పిలుపు నిచ్చారు. అంతే కాకుండా పార్టీ భవిష్యత్ కార్య క్రమాలను రూపొందించడం తోపాటు ప్రజలకు చేరువయ్యే విధంగా చేపట్టే కార్యక్రమాల పైన రాష్ట్ర నాయకత్వం దిశ నిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందాయని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తేనే అట్టడుగు వర్గాల సంక్షేమం పేదరిక నిర్మూలన సాధ్య మన్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ విజయాలను లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి సమాయత్తం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు ఖాజా, మాజీ మండల అధ్యక్షులు సమీర్, సయ్యద్ గౌస్ బాషాతో పాటు పలువురు ప్రతి నిధులు పాల్గొన్నారు.




# హార్సిలీహిల్స్‌ని పతాంజలి కంపెనీకి అప్పగిస్తే ఊరుకోం

## - పేదల ఊటీని ప్రజలకు దూరం చేస్తారా ? - సీపీఐ, కాంగ్రెస్

**మదనపల్లి –సూర్య వాస్తవం, జూన్ 28:** పేదల ఊటీగా పేరు గాంచిన హార్స్ లీ హిల్స్‌ని సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ లు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత ప్రజలకు హార్స్ లీ హిల్స్ ఆంధ్ర ఊటీ అని,ప్రకృతి సౌందర్యాన్ని వీక్షించ డానికి, ప్రకృతి ఒడిలో సేద తీరడానికి పర్యాటకులు తరచూ ఈ ప్రాంతానికి వస్తుంటారని,ఈ కొండ పైన సహజ వనరులు, అటవీ సంపద అపారంగా ఉందని గుర్తు చేశారు.శ్రీ గందానికి పుట్టినిల్లని, ఇంతటి సౌందర్యమైన ప్రాంతాన్ని 18 వ శతాబ్దంలోనే బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించి అభివృద్ధి చేసిందని, చరిత్ర కలిగిన హార్సిలిహిల్స్ ని పతాంజలి అనే కార్పొరేట్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడం సరైన పద్ధతి కాద న్నారు. ఈ ప్రాంతంలో 95 శాతం శ్రమజీవులు, రైతులు నివసిస్తున్నారని అంతర్జాతీయ యోగా కేంద్రం అభివృద్ధి చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అది కార్పొరేట్ యజమానులకు, పెద్ద పెద్ద సెలబ్రిటీలకు పార్టీలు నడుపుకోనే కేంద్రంగా మారుతుందే తప్ప ప్రజలకి ఎలాంటి ఉపయోగం లేదన్నారు. యోగా కేంద్రం అభివృద్ధి కావడం వల్ల ప్రజల ఆరోగ్యం ఎంత మేరకు మెరుగు పడదని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను ప్రభుత్వమే పూర్తి చేసి అందు బాటులోకి తీసుకు వస్తే పేదలకు ప్రభుత్వ వైద్యం అందుబాటు లోకి వచ్చేదన్నారు. కూటమి ప్రభుత్వం కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ ప్రజల ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే పనిలో ఉందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోవాలని, పేదల ఊటీని ప్రజలకు దూరం చేయొద్దని కోరారు. పతాంజలి కంపెనీకి హార్స్ లీ హిల్స్ ను అప్పగించే ప్రయత్నం ఆపకపోతే ప్రజా అగ్రహం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి, మురళి, తంబయ్య శెట్టి లు పాల్గొన్నారు.


## విద్యార్థుల ప్రవర్తన తీరుపై

# అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

## - మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్.మహేంద్ర

**మదనపల్లి –సూర్య వాస్తవం, జూన్ 28:**

విద్యార్థుల ప్రవర్తన తీరు పట్ల అనుక్షణం అప్ర మత్తంగా ఉండాలని మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్ మహేంద్ర సూచించారు. మదనపల్లి పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల కరస్పాండెంట్స్, ప్రిన్సిపాల్స్ తో మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్ మహేంద్ర సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్ డే ర్యాలీని విజయవంతం చేసి నందుకు, ప్రత్యేకంగా వారికి ధన్య వాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచ నలు సలహాలు తెలియచేశారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు ఆదేశాల మేరకు, ప్రతి పాఠశాల మరియు కళాశాలలో కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని, అలాగే ఎలాంటి ర్యాగింగ్ జరగకుండా పాఠశాల, కళాశాల యాజమా న్యాలు అప్రమత్తంగా ఉండా లన్నారు. ప్రతి విద్యా సంస్థలోనూ



సీసీ కెమెరాలు తప్పనిసరిగా పాఠశాల, కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీకు ఏమైనా సమస్యలుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మాదకద్రవ్యాల వినియోగం పట్ల జరిగే దుష్పరి ణామాలను విద్యార్థులకు వివరించాలని, ఇలాంటి విషయాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హాజరైన మదనపల్లి 1 టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎరిషా వలి, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె రామచంద్ర, తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ కళా వెంకట రమణ ఉమ్మడిగా పలు సూచనలను, సలహాలను అందజేశారు. తల్లి, తండ్రి తరువాత దైవానికన్నా గురు స్థానానికే మొదట విలువ ఇచ్చారని, విద్యార్థులను బంగారు భవిష్యత్తు వైపు నడిపించే బాధ్యత మీదేనని తెలియజేశారు. ఇందులో భాగంగా పాఠశాలల కరస్పాండెంట్స్ , ప్రిన్సిపాల్ లు పోలీసు శాఖకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో శ్రీ జ్ఞానాంబిక విద్యాసంస్థల అధినేత గురుప్రసాద్ నాయుడు, ప్రైవేటు పాఠశాలల అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు రఘునాథ రెడ్డి, ప్రేమ్సా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, మదనపల్లి పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.



# గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శిగా బత్తల మారుతి ప్రసాద్



**గుత్తి–సూర్య వాస్తవం,జూన్ 28:** గుత్తి గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మ నూరు జయరాం అధ్యక్షతన గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శిగా బత్తల మారుతి ప్ర సాద్ ను నియమించినట్లు ప్రక టించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం, ఇంచార్జ్ గుమ్మ నూరు ఈశ్వర్,కి తెలుగుదేశం పా ర్టీ నాయకులు కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళ హత్య కేసులో నిందితుడికి రిమాండ్

**- పామిడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.యుగంధర్**



**పామిడి-సూర్య వాస్తవం, జూన్ 28:** పామిడి పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం జరిగిన రాజేశ్వరి అనే మహిళ అనుమానాస్పద మృతి కేసులో శనివారం నాడు పామిడి పట్టణానికి చెందిన వంగనూరు భాస్కర్ అనే వ్యక్తిని పామిడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.యుగంధర్ అరెస్టు చేసి, కోర్టు నందు హాజరు పెట్టి, కోర్టు ఉత్తర్వుల మేరకు రిమాండ్ తరలించారు.

# మలుపు తిప్పిన బస్సు... దారితప్పిన కారు!

**- ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం, రక్తపాతంగా మారిన హైవే**




**పెళ్లకూరు -సూర్యా వాస్తవం,జూన్ 28:**నాయుడుపేట-రేణిగుంట జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఏపీఎస్ఆర్టీసీ కు చెందిన బస్సు (నంబర్: 39Z0855) డ్రైవర్ నిర్లక్ష్యంగా ఒక్కసారిగా మలుపు తిప్పడంతో ఈ ప్రమాదం జరిగింది.బెంగళూరు నుంచి నెల్లూరు వెళ్తున్న కారులో ప్రయాణిస్తున్న వారు తాల్వాయిపాడు వద్దకు చేరుకుంటుండగా, బస్సు ఆకస్మాత్తుగా మలుపు తిరగడంతో వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. కారులో ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనాస్థలిలో రక్తపాతం చోటుచేసుకుని హైవే వద్ద కలకలం రేగింది.గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా నాయుడుపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# పాలూరు రవిరెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం



**పాలూరు -సూర్యా వాస్తవం,జూన్ 28:** నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డితోపులో నివాసముంటూ, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ,ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న విశ్రాంత బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి పాలూరు రవి రెడ్డిని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరామర్శించారు. పాలూరు రవిరెడ్డి త్వరగా పూర్తి ఆరోగ్యంగా కోరుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆకాంక్షించారు.ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, కరీంభాయి చెంచయ్య, ఆబోతుల బాబు తదితరులు ఉన్నారు.

# హైకోర్టు జడ్జి శ్రీనివాసులు రెడ్డిని సన్మానించిన పనబాక గంగరాజు



**నాయుడుపేట - సూర్య వాస్తవం, జూన్ 28:** హైకోర్టు జడ్జి శ్రీనివాసుల రెడ్డిని నెల్లూరు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పనబాక గంగరాజు ఘనంగా సన్మానించారు. శనివారం నెల్లూరు జిల్లా కోర్టును సందర్శించిన హైకోర్టు జడ్జి శ్రీనివాసులు రెడ్డి ని నెల్లూరు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పనబాక గంగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి శ్రీనివాసులు రెడ్డికి పనబాక గంగరాజు శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి

**- అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్**





**కదిరి - సూర్య వాస్తవం, జూన్ 28:** శనివారం నాడు కదిరి పట్టణంలోని ఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఏ కదిరి నియోజకవర్గ అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, ఉమ్మడి అనంతపురం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బి నారాయణప్ప, సిపిఐ పార్టీ కదిరి పట్టణ కార్యదర్శి ఎస్ కే లియాకత ఆలీ, సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి పవన్ వీరితో పాటుగా 24మంది అగ్రిగోల్డ్ బాధితులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడుతూ ...మన పోరాటాల ఫలితంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఉన్న అధికా రులతో కమిటీని నియమించింది .

అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా అధికారులతో కమిటీలను నియమించి అగ్రిగోల్డ్ ఆస్తుల్ని వెరిఫికేషన్ చేయడం అదేవిధంగా స్పెషల్ కోర్టు ఏర్పాటు చేస్తామని మాటి ఇవ్వటం అగ్రిగోల్డ్ బాధితులకు ఊరటగలిగే అంశంగా అందుకుగాను ప్రభు త్వానికి అసోసియేషన్ తరఫున అభినందన తెలియజేశారు. అయితే ప్రభుత్వం పని చేస్తుంది కదా అని మనం నిర్లక్ష్యంగా ఉంటే ప్రభుత్వం కూడా సమస్యను త్వరగా పరిష్కరించలేమని ప్రభుత్వం ఎక్కడైనా ఈ సమస్య పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తే మనమంతా ఐక్యమై మరొక పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే రాష్ట్రస్థాయిలో ఉన్నటువంటి అగ్రిగోల్డ్ బాధితులు అందరూ ఏకము అవ్వాలని గ్రౌండ్ లెవెల్ లో తిరిగి బాధితులందరినీ ఉద్యమం వైపు తీసుకురావాల్సిన అవసరమే ఉంటుందని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పరిష్కారం అయ్యేంత వరకుమనం అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు .ప్రభుత్వం కూడా కమిటీలతో కాలయాపన చేయొద్దని అతి త్వరలో స్పెషల్ కోర్టు ఏర్పాటు చేయాలని వెరిఫికేషన్ ప్రక్రియ కూడా వేగవంతంగా పూర్తి చేయాలని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఇప్పుడు పని చేస్తున్నటువంటి సిఐడి టీంని ఒక సిట్‌గా ఏర్పాటు చేయాలని త్వరగ అగ్రిగోల్డ్ ఆస్తుల్ని వేలం ద్వారా గాని బాధితులకు భూములు ఇవ్వడం ద్వారా గాని సమస్యను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ నూతన భవనం ఏర్పాటుకు ప్రయత్నాలు

**- కమిషనర్ ఫజులుల్లా**

**- పాత తహాశీల్దార్ కార్యాలయం వద్ద నూతన భవన ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం**




**నాయుడుపేట -సూర్య వాస్తవం, జూన్ 28:**

తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపల్ నూతన భవనం ఏర్పాటుకు ప్రభుత్వం 43 సెంట్లులలో నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. శుక్రవారం నాయుడుపేట పట్టణ పరిధిలోని పూతలపట్టు జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న పాత తాసిల్దార్ కార్యాలయం ఉన్న ప్రాంతంలో 43 సెంట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

పావత్త భవ నం శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి అదే ప్రాంతంలో నూతన మున్సిపల్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన భవనం ఏర్పాటు చేయుటకు ఆ ప్రాంతంలో ఉన్నటు వంటి పాత భవనాలను మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. నాయుడుపేట ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా మున్సిపల్ నూతన భవనం కోసం ఎదురు చూస్తున్నారు. ఎన్నో ఏండ్ల ఆకాంక్ష త్వరలో తీరుతుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్న పేట ప్రజలు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కార్యాలయం ఇరుకు ప్రాంతంలో ఉండటంతో కార్యాలయానికి పోవాలంటే ఒక యజ్ఞంలా ఉండేది. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న కార్యాల యం కూడా చాలా ఇరుకుగా ఉన్నది. అది కూడా శిధి లావస్థకి దగ్గరలో ఉన్నందున అందులో పనిచేస్తున్న సిబ్బంది అనుక్షణం భయం భయంతో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నాయుడుపేట పట్టణానికి ఉన్న జనాభా కు కార్యాలయం సరిపోకపోవడం తో చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ఎట్టకేలకు నూతన భవనం వస్తున్నందుకు పేట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ కి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

**- రుయాలో గుండె, కిడ్నీ సూపర్ స్పెషాలిటీ సర్వీసులను ప్రారంభించాలి**

**- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ డిమాండ్**

**- తిరుపతి జిల్లా కలెక్టరేట్ రుయా ఆసుపత్రి వద్ద కాంగ్రెస్ ఆందోళన**




**తిరుపతి -సూర్య వాస్తవం, జూన్ 28:**

ఉమ్మడి జిల్లాల మామిడి రైతులు కష్టాల్లో, కన్నీళ్ళతో రోదనతో ఉన్నారని మామిడి ఫ్యాక్టరీల దగ్గర అష్ట కష్టాలు పడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా, చిత్తూరు జిల్లాలోని మామిడి రైతులను వెంటనే ఆదుకోవాలని మాజీ కేంద్ర మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చింతామోహన్ అన్నారు.తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు ఎకరాలున్న రైతు కుటుంబంలో ఎదిగానని, ముఖ్యమంత్రి స్థాయికి వచ్చానని చంద్రబాబు నాయుడు చెప్తుంటాడు.రైతు బిడ్డనని చెప్పుకునే ఆయన నేడు మామిడి రైతులను ఆదుకోలేకపోతున్నారు. అమరావతిలో భూములు తీసుకున్న రైతులకు సంవత్సరానికి 300 కోట్లు ఇస్తున్నారు. ఎస్ ఆర్ శంకరన్, దమ్ము రామకృష్ణయ్య లాంటి కలెక్టర్లను నేను చూశాను. అటువంటి కలెక్టర్లు నేడు లేరని అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు రైతులను ఆదుకునే దానికి కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మామిడి శుద్ధి కేంద్రాన్ని వెంటనే పరిశీలించాలని సూచించారు. జపాన్, అమెరికా, యూరప్, లండన్ లో వంటి దేశాల్లో మామిడి పండ్లకు విలువ ఎక్కువ. మామిడి రైతులను ఆదుకునేందుకు రూ. 100 కోట్ల రూపాయలు విలువైన వేపర్ హిట్ ట్రీట్ ప్లాంటును తాను తెచ్చానని తెలిపారు. తాను తెచ్చిన మామిడి శుద్ధి కేంద్రాన్ని, నా మిత్రుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందులకు చెందిన తన బంధువులకు ఆ ప్లాంట్ ను ప్రైవేటుకు అప్పగించారని అన్నారు.ప్రాథమిక పాఠశాలల సంఖ్యను తగ్గిస్తే ఊరుకునేది లేదు. ఉద్యమాన్ని లేవనెత్తుతాం. ప్రతి ఊరికి వెళ్లి, ప్రతి బిడ్డ చేతికి పలక, బలపం ఇచ్చి కూటమి ప్రభుత్వం కుట్రలను ఎండగ డుతామని విమర్శించారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా విద్యకు విలువిచ్చి, ప్రతి గ్రామంలోనే కాదు, కుగ్రామంలో కూడా ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించారన్నారు. కుట్రతో కూటమి ప్రభుత్వం ఆ పాఠశాలలను తీసేస్తోంది.

పేద బిడ్డలు చదువుకోవడం, ఇంగ్లీష్ నేర్చుకోవడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని అన్నారు.ఏపీలో 35 వేల పాఠశాలలు ఏర్పాటు చేశాం. ఒక్కో ఊరిలో మూడు నాలుగు స్కూళ్లను తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే అని తెలిపారు.

**- రుయా వద్ద కాంగ్రెస్ పార్టీ నేతల ధర్నా**

రుయాలో కిడ్నీ, గుండె సూపర్ స్పెషాలిటీ సర్వీసులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ రుయా ఎదురుగా ధర్నా నిర్వహించారు.చంద్రబాబు నాయుడు అలిపిరి బాంబు బ్లాస్ట్ లో తీవ్రంగా గాయపడి, రుయా ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చారు.నిరుపేదలు ఎక్కువగా రుయా ఆసుపత్రికి వైద్యం కోసం వస్తుంటారు. ఈ ఆసుపత్రిని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కర్నూలు, వైజాగ్, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని విభాగాలకు వైద్య సేవలు అందుతోంది. రుయాలో ఎందుకు లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రుయా ఆస్పత్రిలో గుండె, కిడ్నీ జబ్బులకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, తేజోవతి, రావణ్, వీరమోహన్, మణి, సమీ ఉల్లా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



### జూలై 3న

# 'హరి హర వీరమల్లు' ట్రైలర్ విడుదల




సినీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రకటన వచ్చేసింది. భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రాలలో ఒకటైన 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ను జూలై 3వ తేదీన విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ చూడని శక్తివంతమైన చారిత్రక యోధుడు 'వీరమల్లు' పాత్రలో కనువిందు చేయనున్నారు. మొఘల్ శక్తిని ధిక్కరించిన ఓ ధైర్యవంతుడి ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం.

క్రిష్ జాగర్లమూడి నుంచి 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలు అందుకున్న దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ.. వెండితెరపై అద్భుతాన్ని సృష్టించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి కూడా తన సహకారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించడమే లక్ష్యంగా పని చేస్తూ.. ప్రతి ఫ్రేమ్ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటోంది చిత్ర బృందం.ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.


ఇప్పటికే విడుదలైన నాలుగు గీతాలకు విశేష స్పందన లభించింది. 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం', 'తార తార' గీతాలు ఒక దానిని మించి మరొకటి శ్రోతలను మెప్పించాయి. బాబీ డియోల్, నిధి అగర్వాల్ తో పాటు ఎందరో ప్రముఖ నటీనటులు 'హరి హర వీరమల్లు'లో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తు న్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి నభూతో నభవిష్యతి అన్నచందాన అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభగల సాంకేతిక బృందం సహకారంతో ఈ చిత్రం ఒక దృశ్య కావ్యంగా రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. చారిత్రాత్మక నేపథ్యంలో అద్భుతమైన నాటకీయత, శక్తివంతమైన ప్రదర్శనలు, ఉత్కంఠభరితమైన యాక్షన్ తో 'హరి హర వీరమల్లు' చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది.

# 'ది ప్యారడైజ్' నాని..



నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తు న్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి సాలిడ్ అప్ డేట్‌ను పంచుకు న్నాడు దర్శకుడు శ్రీకాంత్. ఈ సినిమా సెట్స్‌లోకి నాని ఎంటర్ అయినట్లు ఓ పోస్టర్ ద్వారా తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.

# 'తమ్ముడు' న్యూ పోస్టర్




నితిన్ హీరోగా వేణు శ్రీరామ్ కాంబోలో తెరకెక్కిన చిత్రం 'తమ్ముడు'. సప్తమి గౌడ, వర్ష బొల్లమ్మ హీరోయిన్స్‌గా చేస్తున్నారు. సీనియర్ నటి లయ కీలక పాత్రలో నటించారు. ఈ చిత్రం వచ్చే వారం రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. తాజాగా ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు వారు 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. ఈ విషయాన్ని సోషల్‌మీడియాలో ఓ పోస్టర్ ద్వారా చిత్రబృందం షేర్ చేసింది. ఈ సినిమాకి అజనీష్ లోకనాథ్ సంగీతం అందించగా దిల్ రాజు, శిరీష్ నిర్మాణం వహించారు. జూలై 4న సినిమా విడుదలకాబోతోంది.

# అలాంటి చెత్త కామెంట్లు చేయొద్దు

## - శరీరాకృతిపై కామెంట్లకు నటి సమంత ఘాటు స్పందన



సోషల్ మీడియాలో తన శరీరాకృతిపై వస్తున్న కామెంట్లకు ప్రముఖ నటి సమంత తనదైన శైలిలో గట్టి సమాధానం ఇచ్చారు. తనను విమర్శించే వారికి ఆమె ఓ ఫిట్‌నెస్ సవాల్ విసిరారు. జిమ్‌లో తాను పుల్-అప్స్ చేస్తున్న వీడియోను పంచుకుంటూ, తనపై కామెంట్ చేసే ముందు కనీసం మూడు పుల్-అప్స్ తీసి చూపించాలని, అలా చేయలేని పక్షంలో తన గురించి మాట్లాడటం మానేయాలని ఘాటుగా స్పందించారు.

ఇటీవల ఓ అవార్డుల కార్యక్రమానికి సమంత హాజరయ్యారు. అక్కడ నటి శ్రీలీలతో కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఫోటోలను చూసిన కొందరు నెటిజన్లు, సమంత బాగా సన్నబడ్డారని, అనారోగ్యంగా కనిపిస్తున్నారంటూ కామెంట్లు చేశారు. కొంతకాలంగా తన లుక్స్‌పై వస్తున్న ఇలాంటి విమర్శలకు సమాధానంగా సమంత తాజాగా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ వీడియో పోస్ట్ చేశారు.

ఆ వీడియోలో సమంత జిమ్‌లో ఎంతో శ్రమిస్తూ పుల్-అప్స్ చేయడం కనిపిస్తుంది. దీనికి ఆమె ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ జోడించారు. "ఒక డీల్ చేసుకుందాం. 'సన్నబడ్డావు', 'ఆరోగ్యం బాలేదా?' లాంటి చెత్త కామెంట్స్ నాపై చేసే ముందు, మీరు కనీసం మూడు పుల్-అప్స్ చేయగలగాలి. ఒకవేళ మీరు ఆ పని చేయలేకపోతే, దయచేసి నా గురించి అలా మాట్లాడకండి," అంటూ తన విమర్శకులకు సవాల్ విసిరారు.

కొంతకాలంగా సమంత మయోసైటిస్ అనే ఆటో ఇమ్యూన్ వ్యాధితో పోరాడుతున్న విషయం తెలిసిందే. 2022లో తాను ఈ వ్యాధి బారిన పడినట్లు ఆమె స్వయంగా వెల్లడించారు. అప్పటి నుంచి చికిత్స తీసుకుంటూనే, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. తన ఆరోగ్య పరిస్థితిపై వస్తున్న ఊహాగానాలకు, శరీర మార్పులపై వస్తున్న ట్రోలింగ్‌కు ఈ పోస్ట్‌తో సమంత గట్టిగా బదులిచ్చినట్లయింది.

ఇక సినిమాల విషయానికొస్తే, సమంత నటిగానే కాకుండా నిర్మాతగా కూడా రాణిస్తున్నారు. ఆమె ఇటీవల నిర్మించిన 'శుభం' సినిమా విడుదలైంది. ప్రస్తుతం ఆమె హిందీలో రాజ్, డీకే దర్శకత్వంలో 'రక్త బ్రహ్మాండ్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది.






### ఐదు వికెట్లతో

# చెలరేగిన హాజిల్‌వుడ్..

## - వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం

వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. వెస్టిండీస్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు మూడు టెస్టుల, ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. ఈ క్రమంలో బార్బోడస్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 159 పరుగుల తేడాతో ఆసీస్ ఘనవిజయం సాధించింది. విండీస్ తమ రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 141 పరుగులకే కుప్పకూలింది. టెయిలాండర్ షమీర్ జోషఫ్(44), జస్టిన్ గ్రీవ్స్(38) పర్వలేదని పించారు. జస్టిన్ గ్రీవ్స్ (38), జాన్ క్యాంప్‌బెల్ (23), కీసే కార్టీ (20) మాత్రమే చేశారు. క్రెయిగ్ బ్రాత్‌వైట్ (4), బ్రాండన్ కింగ్ (0), రోస్టన్ ఛేజ్ (2), షై హోప్ (2), అల్జారీ జోసెఫ్ (0), జోమెల్ వారికన్ (3), సీల్స్ (0) విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హేజిల్‌వుడ్ 5, నాథన్ లయన్ 2.. మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్ చెరో వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 81.5 ఓవర్లలో 310 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు కొన్‌స్టాస్ (5), ఉస్మాన్ ఖ్వాజా (15), కామెరూన్ గ్రీన్ (15), జోష్ ఇంగ్లిష్(12) విఫలమవడంతో ఒక దశలో 65/4తో కష్టాల్లో పడ్డ జట్టును హెడ్(61), వెబ్‌స్టర్(63) ఆదుకున్నారు.

# మంధాన రికార్డు సెంచరీ

## తొలి టి20లో ఇంగ్లండ్‌పై 93పరుగుల తేడాతో గెలుపు



**నాటింగ్‌హామ్:** టి20ల్లో భారత కెప్టెన్ స్మృ తి మంధాన రికార్డు శతకంతో చెలరేగింది. దీంతో నాటింగ్‌హామ్ వేదికగా ఇంగ్లండ్ మహిళలతో జరిగిన తొలి టి20లో భారతజట్టు 97పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు భారతజట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. అనంతరం ఇంగ్లండ్‌ను 14.5ఓవర్లలో 113 పరుగులకే పరిమితం చేసి ఈ ఫార్మాట్‌లో ఇంగ్లండ్‌పై భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఈ మ్యాచ్‌కు దూరం కాగా.. పగ్గాలు అందుకున్న స్మృతి మంధాన టి20ల్లో తొలి సెంచరీతోపాటు ఓవరాల్‌గా 62బంతుల్లో 15ఫోర్లు, 3సిక్సర్ల సాయంతో 112 పరుగులు చేసి ఎక్లేస్టోన్ బౌలింగ్‌లో స్కీవర్ బ్రంట్ క్యాచ్ అందుకోవడంతో పెవీలియన్‌కు చేరింది. అంతకు ముందు ఓపెనర్ షెఫాలీ వర్మ(20)తో కలిసి మంధాన 8.3ఓవర్లలో 77పరుగుల భాగస్వా మ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత షెఫాలీ ఔటైనా.. హర్లీన్ డియోల్‌తో కలిసి మరో 96పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి టీమిండియా భారీస్కోర్ కు బాటలు వేసింది. లారెన్ బౌలింగ్‌లో రెండు ఫోర్లలో సెంచరీ పూర్తి చేసుకున్నారు. ధాటిగా ఆడే క్రమంలో రీచా ఘోష్(12), రోడ్రిగ్స్(0) ఔట య్యారు. ఇంగ్లండ్ బౌలర్లు లారెన్ బెల్‌కు మూడు, అర్లాట్, ఎక్లేస్టోన్‌కు ఒక్కోవికెట్ దక్కాయి.

భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్ జట్టును శ్రీఛరాని(4/12), దీప్తి శర్మ(2/32) కట్టడి చేశారు. దీంతో ఇంగ్లండ్ మహిళల జట్టు 14.5ఓవర్లలో 113పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ కెప్టెన్ స్కీవర్ బ్రంట్(66) మినహా.. మిగిలిన ఏ ఒక్క బ్యాటరూ రాణించలేక పోయారు. దీంతో ఐదు టి20ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యతలో నిలువగా.. రెండో టి20 మంగళవారం జరగనుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ స్మృతి మంధానకు దక్కింది.

**స్కోర్‌బోర్డు**

**భారత మహిళల ఇన్నింగ్స్:** షెఫాలీ వర్మ (సి)ఎక్లేస్టోన్ (బి)అర్లాట్ 20, మంధాన (సి)స్కీవర్ బ్రంట్ (బి)ఎక్లేస్టోన్ 112, హర్లిన్ డియోల్ (సి)అర్లాట్ (బి)లారెన్ బెల్ 43, రీచా ఘోష్ (సి)సోఫీ డోంకీ (బి)లారెన్ బెల్ 12, రోడ్రిగ్స్ (సి)స్కీవర్ బ్రంట్ (బి)లారెన్ బెల్ 0, అమన్‌జ్యోత్ కౌర్ (నాటౌట్) 3, దీప్తి శర్మ (నాటౌట్) 7, అదనం 13. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 210 పరుగులు. వికెట్ల పతనం: 1/77, 2/171, 3/186, 4/190, 5/202 బౌలింగ్: లారెన్ బెల్ 4-0-27-3, అర్లాట్ 4-0-38-1, లారెన్ ఫిలర్ 4-0-35-0, స్మిత్ 3-0-41-0, ఎక్లేస్టోన్ 3-0-43-1, క్యాప్సే 2-0-21-0.

ఇంగ్లండ్ మహిళల ఇన్నింగ్స్: డోంక్లే (సి)రీచా (బి)అమన్‌జ్యోత్ 7, వాట్ (సి)హర్లిన్ (బి)దీప్తి 0, స్కీవర్ బ్రంట్ (సి)రీచా (బి)శ్రీచరాణి 66, బ్యూమౌంట్ (బి)దీప్తి శర్మ 10, అమీ జోన్స్ (స్టంప్)రీచా (బి)రాధా యాదవ్ 1, అలైసే కాప్సే (సి)అరుంధతి రెడ్డి (బి)శ్రీచరాణి 5, అర్లోట్ (సి)మంధాన (బి)రాధా యాదవ్ 12, ఎక్లేస్టోన్ (సి)రోడ్రిగ్స్ (బి)శ్రీచరాణి 1, ఫిలర్ (సి)రీచా (బి)అరుంధతి 2, స్మిత్ (నాటౌట్) 0, బెల్ (సి)రోడ్రిగ్స్ (బి)శ్రీచరాణి 2, అదనం 7. (14.5ఓవర్లలో ఆలౌట్) 113పరుగులు. వికెట్ల పతనం: 1/9, 2/9, 3/58, 4/62, 5/70, 6/88, 7/102, 8/111, 9/111, 10/113 బౌలింగ్: అమన్‌జ్యోత్ కౌర్ 2-0-22-1, దీప్తి శర్మ 3-0-32-2, శ్రీచరాణి 3.5-0-12-4, అరుంధతి రెడ్డి 2-0-18-1, రాధా యాదవ్ 2-0-15-2, స్నేవి రాణా 2-0-13-0.

# హైటెక్ వ్యభిచారానికి ఫుల్ స్టాప్

- వ్యభిచారాన్ని అరికట్టడంలో నాయుడుపేట పోలీసుల ముందడుగు
- ఇప్పటికే పలు గృహాలపై దాడులు.. అనేక లాడ్జీలలో తనిఖీలు
- లాడ్జి నిర్వాహకులు.. అలాగే కొంతమంది మహిళలు అరెస్టు
- వ్యభిచార గృహాల నిర్వాహకుల వెన్నులో వణుకు పుట్టిస్తున్న పట్టణ సిఐ బాబి
- యువతను తప్పుదారి పట్టిస్తున్న వాటిల్లో.. ప్రధానమైనవి.. గంజాయి, వ్యభిచారం.. ఈ రెండిటిని అరికట్టడంలో సిఐ బాబి.. ప్రధాన పాత్ర
- వెనుక నుండి వ్యభిచారాన్ని ప్రోత్సహిస్తున్న వారిని కూడా.. కట్టడి చేయాలని ప్రజల నుండి వెల్లువెత్తుతున్న వినతులు
- వెనుక నుండి నడిపిస్తున్న ఆ వ్యక్తులు ఎవరనేది మీడియా బహిర్గతం చేస్తుంది..






**నాయుడుపేట - సూర్య వాస్తవం, జూన్ 28:** ఇటీవల కాలంలో నాయుడుపేటలో.. వ్యభిచార దందా ఎక్కువైంది. . బయట ప్రదేశాల నుంచి యువతలను రప్పించి.. యువకులను ఆకట్టుకోవడంలో.. సఫలమయ్యారని చెప్పాలి... ప్రముఖులు ఉండే ప్రదేశాలలో గృహాలను ఏర్పాటు చేసి... యువకుల ఆకర్షణే ప్రధాన ధ్యేయంగా..కమిషన్లుకు ఆశపడి కొంతమంది వ్యక్తులు.. ఈ దందా మొత్తం నడిపించినట్లు తెలుస్తోంది...కమిషన్ల కకృతిలో యువకులను భాగస్వాములు చేస్తూ.. అందాలను ఆశ చూపి... ఉన్న కాడికి దోచుకుంటున్నారు.. అనేక వ్యాధుల పరం చేస్తున్నారు యువకులను... అనేక చోట్ల గృహాలను ఏర్పాటు చేసి స్థానికంగా చుట్టుపక్కల ఉన్న.. మహిళలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా.. యువతను తప్పుదారి పట్టించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది వ్యభిచారం.... వీటన్నిటికీ ఫుల్ స్టాప్ పెడుతూ నాయుడుపేట పట్టణ సీఐ బాబి తీసుకున్న నిర్ణయంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వ్యభిచార గృహాలపై దాడులు నిర్వహించి అనేక మందిని అదుపులోకి తీసుకోవడమే కాకుండా అలాంటి గృహాలను ఖాళీ చేయించడంలో ప్రధాన పాత్ర పోషించాడు ఆయన..మద్యం గంజాయి మత్తులో అనేక దారుణాలకు ఒడికడుతున్న యువత శృంగార యావతో వ్యభిచార గృహాల వైపు కన్నెచూడడమే కాకుండా... పొట్టకూటి కోసం ఒళ్ళు అమ్ముకుంటున్న.. మహిళల పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారు.. ఏమి చేస్తున్నామో తెలియక అనేక అనర్థాలకు దారితీస్తున్నాయి ఇలాంటి ఘటనలు..ప్రత్యక్షంగా కొందరు. పరోక్షంగా మరికొందరు ప్రత్యక్షంగా తప్పుచేసి కొందరు బట్టబయలయి కటకటాలు పాలైతే... పరోక్షంగా కొందరు.. వెనుక నుండి తతంగాన్ని మొత్తం నడిపిస్తూ.. సమా జంలో పెద్ద మనుషుల్లా చలామణి అవుతున్నారు.

వ్యభిచారానికి గృహాలను సమకూర్చడం మొదలు.. విటులను మాట్లాడి పంపించడం వరకు.. అన్ని తామై వ్యవహరిస్తున్న కొంత మంది.. పెద్ద మను షులుగా చలామణి అవుతు.. వ్యభిచార గృహాలను ప్రోత్సహించడమే కాకుండా.. సమాజాన్ని తప్పుదారి పట్టించడంలో ప్రధాన పాత్ర పోషిసున్నారు. ఇలాంటి వారందరినీ కూడాగుర్తించి సిఐ బాబి లాంటి నిజాయితీగల అధికారులు.. తగిన విధంగా చర్యలు తీసు కోవాలని నాయుడుపేట పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఆర్థిక స్తోమత లేని వారికి ఉచిత న్యాయ సహాయం

**- జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్**




**హిందూపురం- సూర్య వాస్తవం, జూన్ 28 :** తప్పులు చేసి కారాగారాల్లో ఉన్న రిమాండ్ ఖైదీలకు ఆర్థిక స్తోమత లేకపోతే ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలతో ఏ ఏ తప్పులు చేసి జైలుకు వచ్చారు, ఎప్పటినుండి ఖరాగారంలో ఉంటున్నారు, న్యాయ వాదులు ఉన్నారా,లేదా, ఉప కారాగారంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అన్న విషయాలను నేరుగా అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులను ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక స్తోమత లేని రిమాండ్ ఖైదీలకు అర్హత ఉంటే ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. అలాంటి రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి న్యాయవాదులను ఏర్పాటు చేస్తామన్నారు. జైళ్లకు రావడం వల్ల స్వేచ్ఛ కోల్పోతారని తెలిపారు. అదే విధంగా కుటుంబాల గౌరవ మర్యాదలు కూడా దెబ్బతింటాయన్నారు. కనీసం జైలు నుండి బయట వెళ్లిన తర్వాత మంచి ప్రవర్తనతో మెలగాలన్నారు. రిమాండ్ ఖైదీలు ఏమైనా సమస్యలు ఉంటే రాతపూర్వకంగా జైలు ఆవరణలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో వేయాలన్నారు. అనంతరం జైలు గదులు, వంటగది పరిశీలించి ఆహార పదార్థాల తయారీ కోసం ఉపయోగించే నిత్యావసరాల వినియోగంపై ఉప కారాగార అధికారి హనుమప్పతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నురప్ప, న్యాయవాదులు శివశంకర్, సుధాకర్, సందీప్, లోక్ అదాలత్ హేమావతి తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సచివాలయ ఉద్యోగుల బదిలీలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 28 :** సచివాలయ ఉద్యోగుల బదిలీలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల బదిలీలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిలింగ్ ద్వారా చేపట్టాలన్నారు. రేషనలైజేషన్ ప్రకారం సచివాలయం వారిగా బదిలీలు చేపట్టాలన్నారు. నకిలీ సర్టిఫికెట్లు తీసుకువస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని, సొంత మండలానికి ఇవ్వడానికి వీలు లేదన్నారు. ప్రశాంతంగా, ఎలాంటి సమస్య లేకుండా సచివాలయ ఉద్యోగుల బదిలీలను నిర్వహించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, డీఎస్పీ మహబూబ్ బాషా, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సర్వే ఏడి రూప్లా నాయక్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఆర్ఎస్ కాల్స్‌పై అవగాహన



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 28:** పత్తికొండ పట్టణంలోని స్థానిక ఎస్సీ కాలనీలో శనివారం నాడు ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ, డిప్యూటీ ఎంపీడీవో, పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీ ఇన్చార్జ్ ఈవో హాజరై వారు మాట్లాడుతూ ....పత్తికొండ లో శానిటేషన్, ట్యాంక్ క్లీనింగ్, డ్రైనేజీ నిర్వహణపై గ్రామ ప్రజలతో విచారించి, డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షను చేయించడం జరిగినది మరియు తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి చెత్త నుండి సంపద తయారు చేయు కేంద్రమునకు తరలించే విధానం పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి గ్రామ పరిశుభ్రతకు మరియు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది మరియు ఎస్సీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల వివరాలు ఆన్ లైన్‌లో అప్డేట్ చేయండి

**- ఐసీడీఎస్ సూపర్ వైజర్ కొండసాని రజిత**



**శ్రీ సత్యసాయి జిల్లా - సూర్య వాస్తవం, జూన్ 28:** అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారుల వివరాలు(ఎఫ్.ఆర్.ఎస్) ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కొండసాని రజిత తెలిపారు. కొత్తచెరువు మండలం లోచర్ల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ వర్కర్ల సమావేశం పుట్టపర్తి సీడీపీఓ జయంతి ఆదేశాల మేరకు మామిళ్లపల్లె లోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ.. లబ్ధిదారుల వివరాలు ఎప్పటికప్పుడు పెండింగ్ లో లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేస్తేనే కేంద్ర ప్రభుత్వం నుంచి తగినన్ని నిధులు, పౌష్టికాహారం కేటాయించడం జరుగుతుందన్నారు. లేకపోతే లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదముందని పేర్కొన్నారు. కేంద్రాల నిర్వహణకు సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత ఇండక్షన్ స్టౌలను అంగన్వాడీ వర్కర్లకు అందజేశారు.

## హక్కులతో పాటు బాధ్యతలు గుర్తించాలి

**- గ్రామస్తులతో మాట్లాడుతున్న డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్**



**హిందూపురం -సూర్య వాస్తవం ,జూన్ 28:** ప్రజలు తమ హక్కుల తో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలని డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ సూచించారు. శనివారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని మలగూరు పంచాయితీ నందమూరి నగర్ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి నిర్దిష్టమైన హక్కులు, బాధ్యతలను ఇవ్వడం జరిగిందన్నారు. దీని ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 14 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలందరూ తప్పనిసరిగా చదువుకోవాలన్నారు. ఆ వయస్సు ఉన్న పిల్లలను ఎ ట్టి పరిస్థితుల్లోనూ తల్లిదండ్రులు పనులకు పంపించకుండా పాఠశాలలకు పంపి విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. అదే విధంగా దేశం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలన్నారు. ప్రజల తమ బాధ్యతలను గుర్తించి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపాలి

**-వైసీపీ నేత కామిరెడ్డి రాజారెడ్డి**

**నాయుడుపేట - సూర్య వాస్తవం ,జూన్ 28:** నాయుడుపేట రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్ప్రెస్ రైళ్లను నిలుపుదల చేయడంతో పాటు చెన్నై నుండి సూళ్లూరుపేట వరకు వస్తున్న మెమో రైళ్లను నాయుడుపేట వరకు పొడిగించాలని తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తిని వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి కోరారు. శనివారం తిరుపతి నగరంలోని ఎంపీ మద్దెల గురుమూర్తి నివాసంలో ఆయనను కామిరెడ్డి రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మద్దెల గురుమూర్తికి కామిరెడ్డి రాజారెడ్డి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. అనంతరం కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ నాయుడుపేట రైల్వే స్టేషన్‌పలు ఎక్స్ప్రెస్ రైళ్లుకు స్టాపింగ్ కల్పించడం తోపాటు మెమో రైళ్లను నాయుడుపేట వరకు పొడిగించాలని ఎంపీకి వివరించారు. అందుకు స్పందించిన ఎంపీ మద్దెల గురుమూర్తి చెన్నైలోని రైల్వే డిఆర్ఎం తో మాట్లాడ్డం తోపాటు రైల్వే జీఎం కు లెటర్ పంపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ యు సి సి సభ్యులు పేర్నాటి జోసెఫ్, సదరన్ రైల్వే పాసింజర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.మస్తాన్,వైస్ ప్రెసిడెంట్ ఆర్ రాఘవన్,కె.కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# చంద్రబాబు పాలనకి జగన్ పాలనకి ఉన్న తేడా ఇదే

**- ఏడాది కూటమిపాలనపై మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు**



**శాంతిపురం -సూర్య వాస్తవం, జూన్ 28 :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఒక సంవత్సర పాలనలో చేసిన అభివృద్ధిని సంక్షేమ కార్యక్రమాలను గత వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిన అన్యాయాలను అక్రమాలను తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేసిన పనులను పాత్రికేయులతో పంచుకున్నారు. వైసిపి మెగా డీఎస్సీ ఇస్తానని చెప్పి యువతను మోసం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ అమలు.అమ్మఒడి ఒక్కరికే అమలు అదే తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉన్న "తల్లికి వందనం" అమలు చేయడం జరిగింది అంటూ,కరోనా సమయంలో టీచర్లను మద్యం షాపులకు కాపలా ఉంచారు. ఇప్పుడు సాల్ట్ ద్వారా టీచర్స్ కి శిక్షణ, కెరీర్ గైడెన్సు శిక్షణ ఇచ్చామన్నారు.చరిత్రలో తొలిసారిగా ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ఇచ్చిన కూటమి ప్రభుత్వం.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం.ఉచిత పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, పోటీ పరీక్షల మెటీరియల్ పంపిణీ,రాజకీయ నేతలు లేని పాఠ్యపుస్తకాలు, గత వైసిపి ప్రభుత్వంలో జగన్ బొమ్మలతో పాఠ్యపుస్తకాలు నింపేశారు అన్నారు.పంచాయతీరాజ్ లో తొలి ఏడాది కూటమి, వైసీపీ ప్రభుత్వాల మధ్య తేడాలు వివరిస్తూ జగన్ పంచాయితీ నిధులు మళ్లిస్తే, చంద్రబాబు నాయుడు ఏడాది పాలన లో నేరుగా పంచాయతీలకు జమ.వలంటీర్ వ్యవస్థ తీసుకొని సర్పంచ్ లను ఉత్సవ విగ్రహాలు గా మార్చారు.తొలి ఏడాదిలోనే సర్పంచ్ లకు గౌరవం పునరుద్ధరణ చేశారు.అప్పుడు గిరిజన ప్రాంతాల్లో రహదారులు కి.మీ రోడ్డు కూడా వేయలేదు ఇప్పుడు రూ.1,005 కోట్లతో 1,069 కి,మీ రోడ్లు వేశామన్నారు. ప్రజలకు ఉపయోగపడి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను పురో గతిని ఒక సంవత్సరంలో కూటమి ప్రభుత్వం సాధించిందని, ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా చేయడమే నారాచంద్రబాబునాయుడు యొక్క దృఢసంకల్పమని అన్నారు.



## ఎర్రచందనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ

**- కడప స్క్వాడ్ రేంజర్ మదన్మోహన్ రెడ్డి**

**సిద్దవటం - సూర్యవాస్తవం, జూన్ 28:** ఎర్రచందనాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ అని కడప స్క్వాడ్ రేంజర్ మదన్మోహన్ రెడ్డి అన్నారు. కడప ఎర్రచందనం ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది, సిద్దవటం రేంజ్ అటవీ సిబ్బందితో కలసి సిద్ధవటం రేంజ్ నందు రోల్లబోడు బీట్ లోని పలు సమస్యాత్మక ప్రదేశాలలో శనివారం ఎర్రచందనం స్మగ్లర్ల కోసం కూంబింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత అరుదైన ఎర్రచందనం సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అటవీ సమీప గ్రామాల ప్రజలకు కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు తెలియజేయాలని తెలిపారు. ఈ కూంబింగ్ నందు సిద్ధవటం రేంజర్ కళావతి, గొల్లపల్లి సెక్షన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఓబులేష్, ఫ్లయింగ్ స్క్వాడ్ సెక్షన్ అధికారి కాశిరెడ్డి, ఫారెస్ట్ బీటు అధికారులు గాయత్రి, ఆది విశ్వనాథ్, మధు, పెంచల్ రెడ్డి మరియు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ ఈ స్టాంపు కుంభకోణంలో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూన్ 28:** ఈ స్టాంప్ కుంభకోణంలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. శనివారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. కళ్యాణదుర్గం కు చెందిన మీసేవ నిర్వాహకుడు ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు తన కార్యాలయంలో పనిచేసే మరో ఇద్దరు మోహన్ బాబు, భువనేశ్వర్లను నకిలీ ఈ స్టాంప్ కుంభకోణంలో అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈనెల 22న అనంతపురంలోని ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ ఏజీఎం సతీష్ బాబు ఫిర్యాదు మేరకు ఈ స్టాంప్ కుంభకోణం వెలుగు చూసిందని వెల్లడించారు. అతని ఫిర్యాదు ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా కంప్యూటర్లో ఫోటో మార్ఫింగ్ చేసి నేరానికి పాల్పడినట్లు నిందితులు అంగీకరించినట్లు ఎస్పీ తెలిపారు.మొదట అనంతపురంలో కేసు నమోదు చేయగా, తర్వాత కళ్యాణ దుర్గం టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఇందులో విస్తుగొలిపే విషయాలు బయట పడ్డాయని చెప్పారు. మీసేవ బాబు దగ్గర ఎస్ఆర్సి కంపెనీ 2022 నుండి ఇప్పటివరకు 410 ఈ స్టాంప్ డాక్యుమెంట్లు కొనుగోలు చేసిందని ఇందులో 17 డాక్యుమెంట్స్ లో 16 లక్షల 51 వేల రూపాయలు అమౌంట్ చెల్లించినట్లుగా చెప్పారు. అయితే 2000 రూపాయలు మాత్రమే ప్రభుత్వానికి చెల్లించి 16.49 లక్షలు బాబు తన అకౌంట్లోకి వేసుకున్నాడని తేలిందన్నారు. నియో కన్స్ట్రక్షన్స్ , , సూరజ్ ఇన్ఫ్రా కంపెనీ ప్రతినిధులు కూడా ఫిర్యాదు చేశారని వారి అకౌంట్లో నుండి కూడా లక్షల రూపాయలు మీసేవ నిర్వాహకులు కాజేశారని వెల్లడించారు.స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కర్నూల్ నుండి ఇప్పటివరకు 15851 డాక్యుమెంట్లు డ్రా చేసిన మీసేవ నిర్వాహకుడు ఎర్రప్ప రూ.32,80,705లు ప్రభుత్వానికి జమ చేశాడని అయితే ఇంకా పూర్తి దర్యాప్తు చేపడితే మరిన్ని విషయాలు బయటపడతాయని తెలిపారు. నిందితుల నుండి మూడు ఫోన్లు, మూడు కంప్యూటర్లు, మూడు ప్రింటర్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కళ్యాణదుర్గం మీ సేవలో డాక్యుమెంట్ తీసుకున్న వారు ఎవరైనా ఇంకా తాము మోసపోయినట్లు తమ దృష్టికి తెస్తే విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## పీర్ల స్వాముల జలది కట్టకు మరమ్మతులు

**-మరమ్మతులు చేయిస్తున్న మోడల్ స్కూల్ చైర్మన్ గొల్ల పవన్ కుమార్ యాదవ్**



**గుత్తి-సూర్యవాస్తవం,జూన్ 28:** గుత్తి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం,అనంతపురం జల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్మిక శాఖ చైర్మన్ వెంకట శివుడు యాద వ్,గుత్తి,పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలతో మొహరం పండుగ సందర్భంగా పీర్ల స్వాముల జలది కట్ట మరమ్మత్తులు చేపిస్తున్న మోడల్‌స్కూల్ చైర్మన్ గొల్ల పవన్ కుమార్ యాదవ్ గత సంవత్సరం ఏర్పాటుచేసిన కట్ట మీద బండలు పగిలిపోవడం తో మరమ్మత్తులు చేయడం జరి గింది.ఈ కార్యక్రమంలో టిడిపి బి జెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# తూమకుంట చెక్ పోస్టులో రికార్డుల తనఖీ

- ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య
- బెల్ట్ షాపులపై కేసులకు కట్టండి
- ఎమ్మార్పీ కంటే ఎక్కువ రేటు అమ్మితే కేసులు కట్టండి
- కర్నాటక మద్యం రవాణా అరికట్టాలి
- పట్టుబడిన వాహనాలను వేలం పాట నిర్వహించండి
- అధికారులను ఆదేశించిన ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్



**హిందూపురం -సూర్య వాస్తవం, జూన్ 28:** హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరది చాల వరకు కర్నాటక సరిహద్దుల్లో ఉందని, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు గట్టి నిఘా ఉంచి కర్నాటక మద్యం రవాణాను అరికట్టాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య స్థానిక అధికారులకు, సిబ్బంది ఆదేశించారు. శనివారం అనంతపురం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్ తో కలిసి నాగమద్దయ్య స్థానిక ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లో రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. అలాగే కల్లు దుకాణాల నుంచి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పంపించాలని, కల్తీ అరికట్టేలా కల్లు అమ్మకందారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారుల మీద కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలను, అనుమానితులను బైండోవర్ చేయాలని ఆదేశించారు.




రెండు అంతకు మించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని సూచించారు. ఎంఆర్పి ధరలకు మించి మద్యం విక్రయాలు జరిపితే వారిపై కేసులను నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా బెల్టు షాపులు నిర్వహించే వారు ఎంతటి వారైన వారి పై కేసులను నమోదు చేసి, శాఖ పరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం హిందూపురం రూరల్ మండలం తూప కుంట చెక్ పోస్టును ఆకస్మికంగా తనఖకీ చేశారు. ఈ సందర్భంగా నాగముద్దయ్య పలు రికార్డులను పరిశీలన చేశారు. సిబ్బంది చెక్ పోస్టుకు సరిగా విధులకు హాజరు కావడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సిఐ లక్ష్మి దుర్గయ్య వీరి వెంట ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

## వీధి దీపాలు.. వెలిగేది ఎప్పుడు...?

**- 19వ వార్డులో తొలగని అంధకారం..!**

**- ఇబ్బందుల్లో స్థానిక ప్రజలు - చలనం లేని విద్యుత్ శాఖ**



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూన్ 28:** పత్తికొండ పట్టణంలోనీ స్థానిక 19వ వార్డులో వీధి దీపాలు వెలగక స్థానికులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకునే పాపాన పోవడం లేదు. వీధి దీపాల కోసం లక్షలు వెచ్చిస్తున్నాం. ఫలితం శూన్యం అన్నట్టు ఉంది. పత్తికొండ పట్టణంలో మొత్తానికి విద్యుత్ శాఖ నిర్వహణ అధ్వానంగా తయారైంది. 19 వ వాడు నగరంలోనే ప్రధాన వీధిలో ఇది ఒకటి అయినా విద్యుత్ శాఖ సిబ్బంది ఇక్కడ సరైన పర్యవేక్షణ లేదని స్థానికులు వాపోతున్నారు. విద్యుత్ దీపాలు వెలగడం లేదని పత్రికలో వచ్చిన వారికి చలనం కూడా లేదనీ ఈ విషయమై అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకునేవారే కరువయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు... వి డోంట్ కేర్ ... అన్నట్టు గ ఉంది వారి వ్యవహార శైలి. మొత్తానికి వీధి బల్బులు లేక రాత్రిపూట చీకట్లో నడవాల్సి వస్తోంది. దీంతో చీకటి పడిందంటే ప్రజలు బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. ఒక పక్క చీకటి మరో పక్క వీధి కుక్కల భయం వెంటాడుతోంది. ఇప్పటికైనా ప్రజా పాలకులు, అధికారుల వెంటనే స్పందించి బల్బులు వెలిగేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )